నవ లోగిలికి... చంద్ర తోరణం



రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

న్యూస్‌టుడే, తుళ్లూరు

శుభ తరుణమిది... కోట్లాది మనసులు అభిలషించిన శుభ ఘడియలివి.. రాజధాని అమరావతికి పునఃప్రాణ ప్రతిష్ఠ చేసిన అపురూప సన్నివేశమిది..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయ పనులను శనివారం ప్రారంభించడం ద్వారా కొత్త అధ్యాయానికి తెర తీశారు. దృఢమైన సంకల్పంతో ఎంతటి లక్ష్యాన్నైనా సాధించొచ్చని, సంపద సృష్టించడానికి డబ్బు అవసరం లేదని.. మంచి ఆలోచన ఉంటే చాలని పిలుపునిచ్చిన ఆయన అమరావతి నిర్మాణానికి శుభారంభం చేశారు. రాజధాని ప్రాంత మ్యాపులను పరిశీలించిన అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడారు. అంతకుముందు ఆయనకు రైతులు ఎదురేగి ఉత్సాహంగా అభివాదం చేశారు. చంద్రబాబు చిరునవ్వుతో అన్నదాతలకు నమస్కరించారు. సమావేశంలో అమరావతి అభివృద్ధిపై సీఎం స్పష్టమైన విధానాలు ప్రకటించడంతో రాజధాని రైతులు కరతాళ ధ్వనులు చేశారు. ఈ కార్యక్రమానికి రాజధాని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.


మేటి నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం..

- పొంగూరి నారాయణ, పురపాలక శాఖ మంత్రి

ప్రపంచంలో టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని అభివృద్ధి చేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 34 వేల ఎకరాలను రైతులు ఇచ్చారు. అప్పట్లో రూ.48 వేల కోట్లతో అమరావతి పనులు ప్రారంభిస్తే.. జగన్ ప్రభుత్వం రాజధానిని నాశనం చేయాలని చూసింది. ఆ చిక్కులు, సమస్యలు, సాంకేతిక ఇబ్బందులను అధిగమిస్తాం. పనుల ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. డిసెంబరు ఆఖరులోపు పనులకు టెండర్లు పిలవడం పూర్తి చేస్తాం. రైతులకు కౌలు ఇస్తాం.



పూజ చేస్తున్న సీఎం చంద్రబాబు. పక్కన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణకుమార్, సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ తదితరులు



సీఆర్డీఏ కార్యాలయ పనుల వివరాలను చిత్ర ప్రదర్శన ద్వారా సీఎంకు వివరిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్

ఇక జెట్ స్పీడే: చంద్రబాబు, ముఖ్యమంత్రి

కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి అభివృద్ధి పనులు జెట్ స్పీడ్‌తో చేపడతాం. రాష్ట్ర విభజనతో కట్టుబట్టలతో హైదరాబాద్ నుంచి వచ్చేశాం. నూతన రాష్ట్ర రాజధాని నిర్మాణానికి భూసమీకరణకు పిలుపునిస్తే... కొద్ది రోజుల్లోనే 34,241 ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. రాష్ట్రానికి రాజధాని ఉండాలన్న సంకల్పంతో అమరావతికి భూములిచ్చిన అన్నదాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. గత వైకాపా ప్రభుత్వం పోలీసు పాలనతో రైతులపై అక్రమ కేసులు పెట్టింది. అడుగడుగునా హింసించింది.

ఇది శుభపరిణామం

- భాస్కర్, సీఆర్డీఏ కమిషనర్

అమరావతి పనుల పునఃప్రారంభం శుభపరిణామం. రానున్న మూడేళ్లలో రాజధానిలో రహదారులు, భవనాలు, శాసనసభ, సచివాలయం, హైకోర్టు కట్టడాలను పూర్తి చేస్తాం. అమరావతికి, ఇక్కడ పెట్టుబడి పెట్టినవారికి మంచి రోజులొచ్చాయి. నాలుగు నెలల్లోనే ఇక్కడ సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయ భవనం నిర్మిస్తాం. సీఆర్డీఏ, ఏడీసీ, పురపాలక, పలు శాఖలు వచ్చేస్తాయి.

ప్రపంచ స్థాయి నగరంగా...



రాజధాని నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునఃప్రారంభించడంతో అమరావతికి కొత్త కళ వచ్చింది. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని భావిస్తున్నాం. చంద్రబాబునాయుడి సారథ్యంలో అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు పొందుతుంది.

- పువ్వాడ సుధాకర్, అమరావతి ఐకాస కన్వీనర్, తుళ్లూరు.

స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తారు



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ 2047తో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, పోలవరం, రహదారుల అభివృద్ధితో రాష్ట్రం ప్రగతి పథాన పయనించడం ఖాయం.

- మైనేని గిరిజ, రాజధాని రైతు, దొండపాడు

ఉపాధి అవకాశాలొస్తాయి



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సారథ్యంలో అమరావతి నిర్మాణం నిరాటంకంగా సాగుతుంది. దీనివల్ల స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో పనుల్లేక ఇబ్బందిపడ్డ కార్మికులకు ఉపశమనం లభిస్తుంది.

- బండ్ల పట్టాభిరామయ్య, రాజధాని రైతు, తుళ్లూరు.

ఆ కార్యాలయంతో రైతులకు మేలు



రాజధానిలో సువిశాలమైన సీఆర్డీఏ కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరగడానికి దోహదపడుతుంది. సమస్యలను తెలియజేయడానికి విజయవాడ వెళ్లే అవసరం లేకుండా ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తుంది.

- కొమ్మినేని వరలక్ష్మి, రైతు, మందడం

డ్రోన్ షోకు పటిష్ఠ ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనా, సీపీ రాజశేఖరబాబు

కృష్ణలంక, భవానీపురం: రాష్ట్రాన్ని డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ఈ నెల 22, 23న అమరావతి డ్రోన్ సదస్సు నిర్వహిస్తోందని, 22న సాయంత్రం 6.30 నుంచి 8 గంటల వరకు కృష్ణా నది తీరాన కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధిమీనా సూచించారు. డ్రోన్ సదస్సు - షోపై శనివారం కలెక్టరేట్‌లో సీపీ ఎస్వీ రాజశేఖర్‌బాబు, ఉన్నతాధికారులతో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. మంగళగిరిలో సీకే కన్వెన్షన్‌లో ఈ నెల 22, 23న సదస్సు జరుగుతుందని, 22న సాయంత్రం పున్నమి ఘాట్-బబ్బూరి గ్రౌండ్స్‌లో కల్చరల్ ఈవెనింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 5 వేలకు పైగా డ్రోన్లతో భారీ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు.. వి-అన్‌బీటబుల్, లేజర్ బీమ్ షో, బాణసంచా కాల్చడం, మ్యూజిక్ బ్యాండ్ తదితర ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ, డ్రోన్ సమ్మిట్, షో విజయవంతానికి సమష్టి కృషి అవసరమన్నారు. సీపీ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, వీవీఐపీ, వీఐపీ, జనరల్ పబ్లిక్ వారీగా పార్కింగ్, బారికేడింగ్‌పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. వీఎంసీ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, డీఆర్వో శ్రీనివాసరావు, డీసీపీ ఉదయరాణి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. * పున్నమి ఘాట్ వద్ద డ్రోన్ షో ఏర్పాట్లను అధికారులు శనివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు వస్తారనీ.. నిరంతర విద్యుత్తు, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, వసతి, తదితరాలపై దృష్టి సారించాలన్నారు. గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉండాలన్నారు.

మరో 82 రేషన్ దుకాణాలు

కృష్ణలంక: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇచ్చేలా నిత్యావసరాల విషయంలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించమని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా హెచ్చరించారు. చౌక దుకాణాల డీలర్ల నియామక ప్రక్రియపై శనివారం ఆమె అధికారులతో సమీక్షించారు. 800 కార్డులు పైబడిన రేషన్ దుకాణాన్ని రెండుగా విభజించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అదనంగా 82 రేషన్ దుకాణాలు ఏర్పాటు చేసి డీలర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీవోలు కొత్త డీలర్ల నియామకానికి ఈనెల 20న నోటిఫికేషన్ ఇచ్చి.. అర్హులను 12న నియమించాలన్నారు. * కార్డుదారులు బియ్యానికి బదులు మూడు కిలోల జొన్నలు ఉచితంగా పొందే వీలు కల్పించినట్లు నిధిమీనా తెలిపారు. జొన్నల పంపిణీకి డీలర్ల నుంచి ఇండెంట్లు సేకరించి పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్వో వి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ శుభమ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, డీఎస్వో పాపారావు, ఆర్డీవోలు చైతన్య, మాధురి పాల్గొన్నారు.

కృష్ణా ప్రాజెక్టు.. వేగవంతం

- కుడప కొండపై పూర్తయిన ప్రధాన ట్యాంకు
- కోడూరులో 90 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మాణం
- 2025 జూన్ 25కి పూర్తి చేసే లక్ష్యంతో పనులు

ఈనాడు, అమరావతి

ఎ.కొండూరు పరిధిలోని కిడ్నీ బాధిత తండాలకు కృష్ణా జలాలు త్వరితగతిన అందించాలనే లక్ష్యంతో చంద్రబాబు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. జిల్లాలోని కుదప వద్ద ఉన్న కృష్ణా జలాల సంపు నుంచి ఎ.కొండూరుకు నీటిని అందించేందుకు చేపడుతున్న పైప్‌లైన్, ట్యాంకుల పనులు 60 శాతం పైగా పూర్తయ్యాయి. కీలకమైన 76 కిలోమీటర్ల పైప్‌లైన్ పనుల్లో ఇప్పటివరకూ 40 కిలోమీటర్లు పూర్తయింది. కుదప వద్ద కొండపై కడుతున్న భారీ ట్యాంకు నిర్మాణం పూర్తయింది. కోడూరులో 90 వేల లీటర్ల ట్యాంకు నిర్మాణాన్ని ప్రస్తుతం ఆరంభించారు. జాతీయ రహదారి మీదుగా 25 కిలోమీటర్ల పైప్‌లైన్‌ను ప్రస్తుతం చేపట్టాలి. దీనికి డబ్బుల చెల్లింపులన్నీ పూర్తయ్యాయి. త్వరలోనే జాతీయ రహదారుల సంస్థ నుంచి అనుమతులు రాగానే ఈ పనులు ఆరంభిస్తారు. ఈ 25 కిలోమీటర్ల పైప్‌లైన్‌ను ఇప్పటికే తీసుకొచ్చేశారు. వచ్చే ఏడాది జూన్ 25 నాటికి పనులను పూర్తిచేసి.. గిరిజన తండాలకు కృష్ణా జలాలను అందించాలనేది లక్ష్యం.

భావితరాలకు అండగా...

ఎ.కొండూరు కిడ్నీ బాధిత తండాల్లో మరణాలు ఇప్పటికీ ఆగడం లేదు. కనీసం తమ భవిష్యత్తు తరాలనైనా కాపాడుకోవాలంటే.. తమకు స్వచ్ఛ జలాలు అందించాలని ఏళ్లుగా కోరుతున్నారు. గత జగన్ ప్రభుత్వం ఇదిగో అదిగో అని ఐదేళ్లు కాలయాపన చేసిందే తప్ప.. గిరిజన తండాలకు చేసిందేమీ లేదు. సీఎం హోదాలో నాడు జగన్ స్వయంగా వచ్చి కృష్ణా జలాల ప్రాజెక్టు నిర్మిస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేశారు. గత ఐదేళ్లలో కనీసం 350 మందికి పైగా గిరిజనులు కిడ్నీ వ్యాధితో మరణించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన చంద్రబాబు ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే కృష్ణా జలాల ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రస్తుతం ప్రాజెక్టు పనులు త్వరితగతిన సాగుతున్నాయి. విజయవాడ సర్కిల్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ పర్యవేక్షణలో పనులను లక్ష్యంలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. రోజువారీ సమీక్ష నిర్వహిస్తూ పనులు చేపడుతున్నారు.



ముమ్మరంగా పైప్‌లైన్ పనులు



కుదప కొండపై నిర్మాణం పూర్తయిన ప్రధాన ట్యాంకు



కోడూరు వద్ద ట్యాంకు నిర్మాణ పనులు ఆరంభం


38 గిరిజన తండాలకు నీళ్లు..

నీటి సరఫరాలో కీలకమైన కుదప ట్యాంకు పూర్తయింది. ఇక్కడి నుంచి 38 కిడ్నీ బాధిత గ్రామాలకు నీటిని సరఫరా చేస్తారు. ఆ గ్రామాల్లో ఉన్న పాత నీటి ట్యాంకులతోపాటు... కొత్తగా మరికొన్ని నిర్మిస్తున్నారు. కొత్త, పాత కలిపి 36 నీటి ట్యాంకులను సిద్ధం చేస్తున్నారు. వీటిలో అతిపెద్దది కోడూరులో నిర్మిస్తున్నారు. దీని సామర్థ్యం 90 వేల లీటర్లు. ప్రస్తుతం దీని పనులు జరుగుతున్నాయి. ఇవికాక.. 20 వేల నుంచి 60 వేల మధ్య సామర్థ్యం ఉన్న మరో 13 ట్యాంకులను కట్టనున్నారు. ఈ పనులన్నీ ఒకే సమయంలో ఆరంభించి.. అనుకున్న లక్ష్యంలోగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

త్వరగా అందించడమే లక్ష్యంగా..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కలిపి రూ. 49.94 కోట్లతో ఎ.కొండూరు గిరిజన తండాల కోసం ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. కుదప వద్ద కొండపై భారీ ట్యాంకు నిర్మాణం ఆరంభించి.. ప్రస్తుతం దానిని పూర్తిచేశారు. తొలుత సంపు నుంచి నీటిని ఈ ట్యాంకుకు ఎక్కించి.. అక్కడి నుంచి దిగువన ఉన్న ఎ.కొండూరు మండల తండాలకు సరఫరా చేయనున్నారు. 2025 జూన్ నాటికి పనులు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. లక్ష్యంలోగా పనులు పూర్తయితే అన్ని గ్రామాలకూ ఒకేసారి నీటిని అందిస్తారు. లేదంటే.. కనీసం 90శాతం పనులైనా అనుకున్న సమయానికి పూర్తిచేసి.. ఒకవైపు గ్రామాలకు నీటిని సరఫరా చేస్తూ.. మరోవైపు మిగతావి చేపట్టనున్నారు. దీనికోసమే ముందుగా ట్యాంకుల నిర్మాణాన్ని పూర్తిచేస్తున్నారు.

రీ సర్వేలో.. ఏమార్చేశారు!



కొన్న వారిలో ఆందోళన.. క్రమబద్ధీకరణ యత్నాలు

ఈనాడు, అమరావతి

'**వి**జయవాడ పరిధిలో పాత సర్వే నెంబరు 118.. కొత్త సర్వే నెంబరు 112లో భూమి ఆర్ఎస్ఆర్ (రీసర్వే సెటిల్‌మెంటు రిజిస్టర్)లో 'కనకదుర్గం సంవత్సరంలో అయిదు రోజులు' అని వర్గీకరించి ఉంది. 1964లో టౌన్ సర్వే రికార్డు ప్రకారం రెవెన్యూ వార్డు 14 బ్లాక్ నెంబరు 15లో ఎన్‌టీఎస్ నెంబర్లు 1-20 వరకు, బ్లాక్ నెంబరు 16లో ఎన్‌టీఎస్ 1, 2, 3గా నమోదయ్యాయి. ఇవి ప్రైవేటు భూమి ఆంధ్రా సిమెంట్ కర్మాగారంగా వర్గీకరించి ఉంది. ఆర్ఎస్ఆర్, టీఎస్ఆర్, ప్రస్తుతం అక్కడ ఇంటి నెంబర్లు, యజమానులు, అసెస్‌మెంట్ నెంబరు (ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను) వివరాలు పొందుపరిచాం. తదుపరి చర్యలు తీసుకోగలరు.' - విజయవాడ నగరపాలక కమిషనర్ ధ్యానచంద్ర (3.10.24న) కలెక్టర్‌కు రాసిన లేఖ సారమిదీ.

దుర్గగుడికి చెందిన రూ.200 కోట్ల విలువైన 11.54 ఎకరాలు మాయంపై 'ఈనాడు' వరుస కథనాలతో వెలుగులోకి తేగా.. ఆ గుట్టు తేల్చే దస్త్రం కదులుతోంది. ఒకప్పుడు దేవస్థానం భూములు క్రమేపీ పట్టా భూములుగా మారి... ప్రైవేటు లే ఔట్ వెలసి స్థిరాస్తి వ్యాపారం జరిగింది. ప్రస్తుతం ఇది వెలుగు చూడగా స్థలాలు కొన్న వారిలో కలవరం మొదలైంది. భూ యాజమాన్య హక్కులకు ఆర్ఎస్ఆర్ ప్రామాణికం కావడంతో దేవదాయ శాఖ భూములను పట్టణ రీసర్వే జరిగినప్పుడే ఎన్‌టీఎస్ నెంబర్లుగా మార్చేసి అమ్మేశారు. నగరపాలిక రికార్డులను కలెక్టర్‌కు ఇచ్చినా.. రెవెన్యూ రికార్డులను బయటపెట్టలేదు. ఈభూముల్లో బహుళ అంతస్తులు, విలాస భవనాలు వెలవగా.. చాలామంది వ్యాపారులు, ఐఏఎస్ అధికారులే యజమానులు. మరోవైపు నగదు చెల్లించి ఈ భూములను క్రమబద్ధీకరించుకునే యత్నాలు ప్రారంభించారు.

దేవదాయ శాఖ, దుర్గగుడి అధికారులు పట్టించుకోక భూముల గుర్తింపు ఓ పట్టాన జరగలేదు. ఆర్ఎస్ఆర్ ప్రామాణికంగా దుర్గగుడి భూములుగా గుర్తించి సామాజిక కార్యకర్త కృష్ణారావు దరఖాస్తు చేసే వరకు ఆలయ అధికారులకే తెలీదు. తర్వాత కూడా వారు పరిరక్షణకు ఆసక్తి చూపలేదు. దీనిపై నిరంతర అనుశీలనతో నగరపాలిక, మండల రెవెన్యూ అధికారులు భూములను గుర్తించి సర్వే చేశారు. వీటిని ముందుగా నిషేధిత జాబితాలో చేర్చాలని అప్పటి కలెక్టర్, జేసీ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించినా ఫలితం లేదు. రెవెన్యూ అధికారుల నుంచి వివరాలు వస్తేనే రిజిస్ట్రేషన్లు ఆపేస్తామని సబ్‌రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఎట్టకేలకు సర్వే పూర్తవగా పాలిక రికార్డులోనే వర్గీకరణ మారి ప్రైవేటు భూమిగా మార్చారని తేల్చారు.

వాళ్లందరి పేర్లతో..

దుర్గగుడి భూములు 11.54 ఎకరాలు 127 మంది పేర్లతో నగరపాలికలో అసెస్‌మెంటు చేసి ఉన్నాయి. వీటిలో రహదారులూ ఉన్నాయి. మొదట ఆంధ్రా సిమెంట్ కర్మాగారంగా నమోదైంది. తర్వాత 2004లో లే ఔట్‌గా మార్చి నివేశన స్థలాలు చేశారు. సర్వేనెంబరు 112లో (పాత సర్వేనెంబరు 118) లెక్క తీయగా లోటస్ ల్యాండ్ మార్క్ ప్రాంతంగా ఉందని తేల్చారు. ఎల్‌పీ నెంబరు 11/2004, రివైజ్డ్ ఎల్‌పీ నెంబరు 4/2006గా గుర్తించారు. రీసర్వే నెంబరు 112లో భూమి ఆర్ఎస్ఆర్‌లో కనకదుర్గం సంవత్సరంలో అయిదు రోజులు కాపుగా నమోదైంది. 1964లో టౌన్ సర్వే రికార్డు దఖలా రెవెన్యూ వార్డు నెంబరు 14లో బ్లాకు నెంబరు 15గా ఉన్నాయి. ఎన్‌టీఎస్ నెంబర్లు 1-20 వరకు, వార్డు నెంబరు 14 బ్లాకు నెంబరు 16లో ఎన్‌టీఎస్ నెంబర్లు 1, 2, 3గా ఉన్న వాటి ఇంటింటి సర్వే చేశారు. ఆక్రమణదారుల వివరాలను, ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను జతపరిచి వీఎంసీ కమిషనర్ కలెక్టర్‌కు నివేదించారు. దీంతో ఈ సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో చేర్చి తదుపరి చర్యలు తీసుకునే వీలుంది.

కీలక శాఖలతో సంప్రదిస్తున్నాం

ఈ వ్యవహారం 2023 డిసెంబరులో జి.కృష్ణారావు దరఖాస్తు ద్వారా మా దృష్టికి వచ్చింది. కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లో దస్త్రాలు, ఐఎఫ్ఆర్ కోసం మా సిబ్బంది వెళ్లగా లభించలేదు. ఈ భూములను దేవదాయశాఖవిగా నిషేధిత జాబితాలో చేర్చాలని మళ్లీ కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. ఈ అర్జీని మరోసారి దేవదాయ శాఖకు కలెక్టర్ పంపారు. దీనిపై న్యాయసలహా తీసుకోగా దేవాలయ ఆస్తుల రిజిస్టర్‌లోనూ, నిషేధిత జాబితాలోనూ చేర్చాలని సూచించారు. మరోసారి కృష్ణారావు దరఖాస్తుపై జేసీకి ఫిర్యాదు చేయగా.. మాకు నోటీసులు అందాయి. దీనిపై విచారణకు హాజరై సర్వే చేయాలని కోరాం. రెవెన్యూ, జిల్లా దేవదాయ, మున్సిపల్ అధికారులతో సంప్రదిస్తున్నాం. **- రామారావు, ఈవో**

సురక్షిత ప్రాంతాలకు ప్రజల తరలింపు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వరద హెచ్చరికల కారణంగా కృష్ణా నది తీరంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో తగిన సమాచారం ఇవ్వడానికి, సహాయం చేయడానికి ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కృష్ణా నదిలో నీటి మట్టం శనివారం నాటికి పెరగడంతో పాటు, మరింత పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్లోని అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.

కంట్రోల్ రూం నెంబర్లు ఇవే.. బాధితులకు అవసరమైన సాయం కోసం 81819 60909, 0866 2427485, 0866-2424172 నెంబర్లకు ఫోన్ చేయాలని కమిషనర్ కోరారు.

మహిళా సాధికారతకు జ్యోత్స్న ఎనలేని కృషి



హాజరైన జస్టిస్ టి.రజని

మంగళగిరి, దుగ్గిరాల, న్యూస్‌టుడే: గుళ్లపల్లి జ్యోత్స్న ఆశయాలను కొనసాగించడమే ఆమెకిచ్చే ఘనమైన నివాళి అని, సమాజానికి ఆమె చేసిన సేవలు ఎనలేనివని వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న సంతాప సభ శనివారం మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద ఉన్న సీకే కన్వెన్షన్‌లో జరిగింది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..'తరుణీ తరంగాలు' ప్రధాన కార్యదర్శిగా, 'సేఫ్' వ్యవస్థాపకురాలిగా జ్యోత్స్న చేసిన సేవలను స్మరించుకున్నారు. మహిళల పక్షాన అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి నుంచి వామపక్ష భావాలతో పెరిగిన ఆమె మహిళా సాధికారతకు ఎంతో కృషి చేశారని, ఆమె మృతి తీరని లోటని పేర్కొన్నారు. జ్యోత్స్న ముందుగానే తీసుకున్న నిర్ణయం మేరకు కుటుంబ సభ్యులు ఆమె శరీరాన్ని మంగళగిరి ఎన్నారై ఆసుపత్రికి దానం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ శేషసాయి, జస్టిస్ టి. రజని, తెలంగాణ సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ ఆశాలత, మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, దేవినేని ఉమ, మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, మాజీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మధు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, అక్కినేని వనజ, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల సుబ్బారావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, కేరళ హైకోర్టు లాయర్ల సంఘం అధ్యక్షుడు థామస్ అబ్రహం, రామోజీ ఫిలిం సిటీ ఎండీ విజయేశ్వరి, సీపీఎం నేత బాబురావు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా, విజయవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి శివరాంప్రసాద్, పలువురు పారిశ్రామికవేత్తలు, విద్యా వేత్తలు, వైద్యులు పాల్గొన్నారు.



జ్యోత్స్న చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఆమె భర్త, ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్, కుటుంబ సభ్యులు



హాజరైన ప్రముఖులు

ఉన్నదంతా ఊడ్చి పెట్టారు

- కోర్టులో ఉద్యోగాల పేరుతో మోసం
- రూ.లక్షల్లో వసూళ్లు
- అడిగితే చంపేస్తానని వైకాపా నాయకుడి బెదిరింపులు



మోసం చేసిన వారి చిత్రాలు చూపుతున్న బాధితులు

విజయవాడ(భవానీపురం), న్యూస్‌టుడే : కొందరు న్యాయమూర్తులు, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తమకు తెలుసని, కోర్టులో ఉద్యోగాలు, చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలు ఇప్పిస్తామంటూ రూ. లక్షలు వసూలు చేసిన ముఠా బాగోతం బయటపడింది. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకున్న వైకాపా నాయకుడు రెండేళ్లుగా బాధితులను ఇబ్బంది పెడుతున్నాడు. ఆత్మహత్యే శరణ్యం అనుకున్న సమయంలో తెదేపా నాయకుల చొరవతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం మీడియాను ఆశ్రయించి వివరాలు వెల్లడించారు.



మాజీ సీఎం జగన్‌తో నిందితుడు అహ్మద్

పల్నాడు జిల్లా నూజండ్ల మండలంలో లింగం నిర్మలాదేవి కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్నారు. ఆమెకు ఏలూరు జిల్లాకు చెందిన అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు జెల్లూరి రామలక్ష్మితో ఐదేళ్లుగా పరిచయం ఉంది. 2022 సెప్టెంబరులో నిర్మలాదేవికి రామలక్ష్మి ఫోన్ చేసి తనకు విజయవాడకు చెందిన వైకాపా నాయకుడు షేక్ అహ్మద్ ఒక వివాహంలో పరిచయం అయ్యాడని, అతనికి పార్టీలో మంచి పలుకుబడి ఉందని చెప్పారు. అతనికి న్యాయవాది టి.వెంకటరమణారావు తెలుసని చెప్పారు. కృష్ణా జిల్లా కోర్టులో క్లర్క్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల నోటిఫికేషన్ వచ్చిందని, న్యాయవాది వెంకటరమణారావుకు తెలిసిన న్యాయమూర్తులు ఉన్నారని అతని ద్వారా నేరుగా ఆ ఉద్యోగాలు పొందవచ్చని అహ్మద్ చెప్పినట్లు పేర్కొన్నారు. క్లర్క్‌కు రూ.10లక్షలు, జూనియర్ అసిస్టెంట్‌కు రూ.12లక్షలు చెల్లిస్తే ఉద్యోగం వస్తుందని చెప్పారు. దీంతో నిర్మలాదేవి క్లర్క్ ఉద్యోగం, రామలక్ష్మి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కావాలని కోరారు. మొదటి విడత చెరో రూ.5లక్షలు అహ్మద్, వెంకటరమణారావు, న్యాయవాది సహాయకుడు కిషోర్‌లకు విద్యాధరపురంలో ఇచ్చారు. ఉద్యోగం వచ్చిన తర్వాత మిగిలినవి ఇవ్వాలని వారు మహిళలకు సూచించారు. అదే సమయంలో రామలక్ష్మి కుమార్తె డిగ్రీ పూర్తి చేశారు. ఆమెకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం మరో రూ.5లక్షలు సమర్పించారు. 2023 నవంబరులో ముగ్గురికీ ఉద్యోగాలు వచ్చినట్లు అహ్మద్ నకిలీ నియామక పత్రాలను వాట్సప్ ద్వారా వారికి పంపాడు. ఉద్యోగాలు పొందిన వారి పేర్ల స్థానంలో ముగ్గురి పేర్లను ఉంచి పంపాడు. మిగిలిన డబ్బులు ఇవ్వాలని కోరగా నిర్మలాదేవి రూ.5 లక్షలు, రామలక్ష్మి, ఆమె కుమార్తెకు చెందిన డబ్బులు రూ.14 లక్షలు బదిలీ చేశారు. ఆ తర్వాత అహ్మద్ పంపిన నియామకపత్రం నకిలీదిగా గుర్తించి ప్రశ్నించగా చంపుతామని బెదిరించారు. తమ వెనుక పెద్దలు ఉన్నారని, హత్య చేసినా మూడు రోజుల్లో బయటకు వచ్చేస్తామంటూ బెదిరింపులకు దిగారు.



న్యాయవాది వెంకటరమణారావు

కోళ్ల వ్యర్థాలు ఇప్పిస్తామంటూ..

చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలు ఇప్పిస్తామంటూ అహ్మద్, అతని బృంద సభ్యులు రూ. లక్షల్లో డబ్బుల వసూళ్లకు పాల్పడ్డారు. రామలక్ష్మి ద్వారా జులూరి విజయకుమారి అనే మహిళను అహ్మద్ పరిచయం చేసుకున్నాడు. విజయకుమారి మేనల్లుడు సత్యనారాయణకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, భర్త శ్రీనివాస్‌కు చేపల చెరువుల్లో వేసేందుకు నగరంలోని చికెన్ వ్యర్థాలు ఇప్పిస్తానంటూ అహ్మద్ రూ.22.50 లక్షలు తీసుకున్నాడు.

☛ రామలక్ష్మి భర్త జల్లూరి శ్రీనివాసరావుకు విజయవాడ నగరంలోని చికెన్ దుకాణాల నుంచి వ్యర్థాలు, జగనన్న కాలనీల్లో స్థలాలు ఇప్పిస్తానంటూ రూ.16లక్షలు తీసుకున్నాడు. వారంతా అప్పులు చేసి అతనికి డబ్బులు ఇచ్చాడు. అహ్మద్, అతని బృందం చుట్టూ డబ్బుల కోసం తిరుగుతున్నా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో స్థానిక తెదేపా నాయకుల ద్వారా భవానీపురం పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరే కాకుండా మరికొందరి వద్ద నుంచి ఈ ముఠా సభ్యులు డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది.

అప్పు చేసి కట్టా..

నాకు భర్త లేడు. అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్నా. కోర్టులో ఉద్యోగం ఇప్పిసానని అహ్మద్ చెప్పడంతో నమ్మి అప్పులు చేసి డబ్బులు ఇచ్చాను. ఇప్పటి వరకు ఉద్యోగం ఇప్పించలేదు. నకిలీ నియామకపత్రాన్ని ఇచ్చారు. ఈ విషయమై ప్రశ్నించడంతో చంపుతానని బెదిరిస్తున్నారు. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఆత్మహత్య చేసుకుందామనుకున్నా. ఈ సమయంలో మీడియా ముందుకు వచ్చాను. **- నిర్మలాదేవి**

పొలం అమ్మి ఇచ్చాం

నాకు, కుమార్తెకు ఉద్యోగం, నా భర్తకు వ్యాపార అవకాశం ఇప్పిస్తానంటే నమ్మి అహ్మద్, న్యాయవాది వెంకటరమణారావులకు పొలం అమ్మి అప్పులు చేసి డబ్బులు ఇచ్చాం. అప్పుల వారి వేధింపులు తట్టుకోలేక విజయవాడ వచ్చేశాం. ఏడాది నుంచి ఇక్కడే ఉంటూ డబ్బులు కోసం తిరుగుతున్నాం. అనేక విధాలుగా మమ్మల్ని బెదిరిస్తున్నారు. **- రామలక్ష్మి**

ప్రభుత్వం న్యాయం చేయాలి

చేపల వ్యర్థాలు ఇప్పిస్తానంటూ, నా మేనల్లుడికి ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.22.50 లక్షలు తీసుకున్నారు. ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వడం లేదు. చంపుతామని బెదిరిస్తున్నారు. **- విజయకుమారి**

పేదల ఇళ్లు ఖాళీ చేయిస్తారా?



పాత రాజరాజేశ్వరి పేట వాసులతో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు

విద్యాధరపురం, న్యూస్‌టుడే : పాత రాజరాజేశ్వరిపేటలోని రైల్వే స్థలాలను అమ్ముకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదల ఇళ్లను తొలగించానుకుంటోందని, ఇది దుర్మార్గం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు విమర్శించారు. పాతరాజరాజేశ్వరిపేటలో పదిహేను రోజుల్లో ఇళ్ల తొలగింపుపై రైల్వే అధికారులు దండోరా వేయించడాన్ని నిరసిస్తూ సీపీఎం నాయకులు శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ విజయవాడ రైల్వేస్టేషన్‌ను 90 ఏళ్ల పాటు ప్రైవేటు కంపెనీలకు లీజుకు ఇచ్చిన భాజపా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి పేదల ఇళ్లు కూల్చడానికి సిద్ధపడుతోందని మండిపడ్డారు. వరద కారణంగా నెల రోజులుగా మానసిక ఆందోళనకు గురైన కుటుంబాలకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిలువ నీడ లేకుండా చేసేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు కూలిస్తే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. పేదల ఇళ్ల పరిరక్షణ పోరాటానికి సీపీఎం అండగా నిలుస్తుందన్నారు. మరో కార్యక్రమంలో సీపీఎం పశ్చిమ నగర కార్యదర్శి సత్యబాబు నేతృత్వంలో బృందం శనివారం ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజలకు సంఘీభావం తెలిపింది. ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న 500కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు సూరిబాబు, నారాయణ, మల్లేశ్వరరావు, శంకర్, రమణ, సత్యబాబు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ బకాయిలు చెల్లించండి



మాట్లాడుతున్న విద్యాసాగర్. వేదికపై ప్రతినిధులు

విజయవాడ(గాంధీనగర్): గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించాలని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ఎన్జీవో కార్యాలయంలో సంఘం నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ అలసత్వం కారణంగా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆరు విడతల కరవు భత్యం బకాయిలు చెల్లించలేదని విమర్శించారు. జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ ఖాతాల్లో దాచుకున్న డబ్బు నుంచి రుణాలు మంజూరు చేయడం, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించడంలో తీవ్ర జాప్యం చేశారని ఆరోపించారు. రూ.20వేల కోట్లకు పైగా ఉద్యోగుల బకాయిలను పెండింగ్‌లో పెట్టిందని వాపోయారు. పీఆర్సీ, డీఏ బకాయిలు, సీపీఎస్ రద్దుపై ఉద్యమం చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లపై కేసులు పెట్టిందని మండిపడ్డారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. నూతన ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించడం హర్షణీయమన్నారు. ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటోందని పేర్కొన్నారు. ఐకాస పిలుపు మేరకు ఒక రోజు వేతనం మొత్తం రూ.120 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందజేసిన ఉద్యోగులను అభినందించారు. నగర శాఖ అధ్యక్షుడు సి.హెచ్.వి.ఆర్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశంలో డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, బి.సతీష్‌కుమార్, నజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాసరావు, బి.రాజశేఖర్, వి.వి.ప్రసాద్, బి.మధుసూదనరావు, డి.రాజచౌదరి, ఖాసీం సాహెబ్, ఎం.శ్రీనివాసరావు, కె.ఆర్.ఎస్.గణేష్, పి.శ్రీనివాసరావు, శివశంకర్, వరప్రసాద్, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యవసాయ కూలీ మృతి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని శనగపాడుకు చెందిన దారావత్ బాలాజీ (50) శనివారం పిడుగుపాటుకు గురై మృతి చెందారు. బాలాజీ గ్రామంలో వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవిస్తుంటారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం గేదెలను పొలం నుంచి ఇంటికి తోలుకొస్తుండగా గ్రామ సమీపంలోకి రాగానే పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 254 చికెన్ స్కిన్‌లెస్ - 264.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డ ధర 100 గుడ్లకు రూ. 510 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

నైపుణ్యాలతోనే ఉపాధి అవకాశాలు

లబ్బీపేట(విజయవాడ సిటీ): యువతకు నైపుణ్యాలు ఉంటేనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈవో జి.గణేష్‌కుమార్ అన్నారు. ది ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ హెచ్‌ఆర్ కాంక్లేవ్‌ని విజయవాడ ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు ఉన్నాయని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు దాసరి రామకృష్ణ మాట్లాడుతూ... ఐటీ అసోసియేషన్ సంస్థ ఎలాంటి సిబ్బంది అవసరమో తెలియజేసేందుకు హెచ్.ఆర్.కాంక్లేవ్ నిర్వహించినట్లు తెలిపారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా విజయవాడ సెంటర్ జాయింట్ డైరెక్టర్ బి.వినయ్‌కుమార్, హెచ్‌సీఎల్ టెక్ అసోసియేట్ ఉపాధ్యక్షుడు శివప్రసాద్ ప్రసంగించారు. ఐటీపీఎస్ ఛైర్మన్ ఇంద్రజిత్, అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

వంద పడకలే..!

- నందిగామ ప్రభుత్వ వైద్యశాలలో సేవలు నామమాత్రం
- ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని వినతి



నందిగామలో డీవీఆర్ ప్రాంతీయ ఆసుపత్రి

నందిగామ, న్యూస్‌టుడే

నందిగామలో పేరుకే వంద పడకల ప్రభుత్వ వైద్యశాల ఉంది. ఇక్కడ రోగులకు సాధారణ వైద్య సేవలే అందుతున్నాయి. అత్యవసర వైద్యం అవసరమైతే విజయవాడ వెళ్లాల్సిందే. సకాలంలో వైద్యం అందక రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. వైకాపా ప్రభుత్వంలో స్థానిక వైద్యశాలను వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ జీవో జారీ చేశారు. భవన నిర్మాణం, స్థలం కొనుగోలుకు నిధులు విడుదల చేయలేదు. కానీ అప్పటి వైకాపా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల ముందు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేశారు.

ఇరుకు స్థలంలో..

డీవీఆర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకలుగా అప్‌గ్రేడ్ చేశారు. ఆ మేరకు వైద్యులు, సిబ్బందిని నియమించారు. ఐదు ఎకరాల స్థలం కొనుగోలు, భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్లు వైకాపా ప్రభుత్వం జీవోలో పేర్కొంది. నిధులు మాత్రం విడుదల చేయలేదు. ప్రస్తుతం పాత వైద్యశాలలోనే అరకొర సౌకర్యాల మధ్య సేవలు కొనసాగిస్తున్నారు. మూడు వార్డుల్లో ఇరుకు స్థలంలో మంచాలు వేశారు. అలా వేసినా 80 పడకలే ఏర్పాటు చేయగలిగారు. అన్ని రకాల వైద్య పరికరాలు మంజూరు చేయలేదు. ఉన్నవి అమర్చడానికి వీలుకాని పరిస్థితి. వైద్యులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు.



చికిత్స పొందుతున్న రోగులు

కూటమి ప్రభుత్వంపై ఆశ

అత్యవసర వైద్యానికి రోగులు విజయవాడ వెళ్లి వ్యయప్రయాసలకు గురవుతున్నారు. శస్త్రచికిత్సలు చేయడానికి థియేటర్, పరికరాలు లేక వైద్యులు ఏమీ చేయలేకపోతున్నారు. కేవలం గర్భిణులకు మాత్రమే శస్త్రచికిత్సలు చేస్తున్నారు. స్కానింగ్ యంత్రం ఉన్నా రేడియాలజిస్ట్ లేరు. గర్భిణులకు గైనకాలజిస్ట్‌లు స్కానింగ్ చేస్తున్నారు. మిగిలిన వారు బయటకు వెళ్లాల్సిందే. జాతీయ రహదారి ఉండటం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి విజయవాడ రిఫర్ చేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపైనే ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే సౌమ్య స్పందించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి వంద పడకలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

కొత్త భవనం నిర్మిస్తేనే సౌకర్యాలు

– సత్యనారాయణ, సూపరింటెండెంట్

వంద పడకల వైద్యశాలకు నూతన భవనం నిర్మిస్తే అన్ని వైద్య సేవలు అందించడానికి వీలవుతుంది. అవసరమైన వైద్య సామగ్రి కూడా కావాలి. ఇక్కడ సౌకర్యాలు లేకే అత్యవసర కేసులను విజయవాడ పంపిస్తున్నాం. వైద్యులు, సిబ్బంది ఉన్నారు. థియేటర్ లేక శస్త్రచికిత్సలు చేయలేకపోతున్నాం.

వరద బాధితులకు ప్రత్యేక వైద్యం



వైద్య సేవలను పరిశీలిస్తున్న బబిత, సత్యానంద్, స్రవంతిరాయ్, సుహాసిని

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : హాయిగా జీవించాలన్నా, జీవితంలో ముందుకు వెళ్లాలన్నా.. ఆరోగ్యంగా ఉండడం ఎంతో ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం. బబిత పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో శనివారం వాంబేకాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎం.సత్యానంద్, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని తదితరులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మార్గనిర్దేశనంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరద ప్రభావంతో నగరంలోని అనేక ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వీరికి కార్డియాలజిస్ట్‌తో పాటు గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, ఫిజీషియన్ తదితర స్పెషలిస్ట్ వైద్యసేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రూ.3లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వారి పిల్లలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీలు, వరదలు వంటి విపత్తు ప్రభావిత ప్రజలకు న్యాయ సలహా, సహాయం కోసం ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనికి జిల్లా, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థలను సంప్రదించవచ్చని వివరించారు. అదేవిధంగా 15100 హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయవచ్చని ఎం.బబిత వివరించారు. డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని మాట్లాడుతూ.. వరదతో వాంబేకాలనీ తీవ్ర ప్రభావానికి గురైందని, ఇక్కడి ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు స్పెషలిస్ట్ వైద్యులతో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈసీజీ, ఎకో పరీక్షలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 63 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచామని ఆమె వివరించారు. 305 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ డిప్యూటీ సెక్రటరీ హెచ్.అమరరంగేశ్వరరావు, నార్త్ ఏసీపీ స్రవంతి రాయ్, అజిత్‌సింగ్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు, డీపీఎంవో నవీన్, డీపీవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి కాంగ్రెస్ సమావేశాలు

విజయవాడ (గవర్నర్‌పేట) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీలు, అనుబంధ విభాగాలతో ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఈ నెల 24 నుంచి సమావేశాలు నిర్వహించనున్నారని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్. రాజా ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీసీసీ కార్యాలయం ఆంధ్రరత్నభవన్‌లో ఈ సమావేశాలు జరుగుతాయని చెప్పారు. అక్టోబరు 24న శ్రీకాకుళం, 25న మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, 26న కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, 27న కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, 28న ప్రకాశం, ఎస్‌పీఎస్ నెల్లూరు, నవంబరు 6న వై.ఎస్.ఆర్.కడప, అన్నమయ్య, నంద్యాల, కర్నూలు, 7న అనంతపురం, శ్రీసత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాల నాయకులతో షర్మిల సమావేశమవుతారు. పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు, సలహాలు స్వీకరిస్తారని ఆయన పేర్కొన్నారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

పోటీతత్వమే ప్రతిభకు గీటురాయి



విజేతలతో కరస్పాండెంట్ మల్లిగార్జున్

మైలవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని పోటీతత్వమే వారిలో ప్రతిభకు గీటురాయిగా మారుతుందని స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ మల్లిగార్జునన్ పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పరీక్షల్లో భాగంగా శనివారం ఆ పాఠశాలలో 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అంశాలపై 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీ పరీక్ష నిర్వహించారు. పి.గౌరీమహేశ్వరి, కె.షర్మిల, ఓ.హరిత లు మొదటి మూడు స్థానాలు సాధించి, బహుమతులు అందుకున్నారు.

పశువైద్యశాల తనిఖీ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్.ఎం.హనుమంతరావు రెడ్డిగూడెం మండల పశువైద్యశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాఖపరమైన కార్యక్రమాల పురోభివృద్ధిని పరిశీలించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో డా.డి.తులసి తదితరులు పాల్గొన్నారు.

శేషాచల శ్రీనివాసుడికి విశేష పూజలు



పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలను సమీప మెట్టగుట్ట గజలక్ష్మీ సమేత శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో శనివారం అర్చకులు శ్యామ్‌సుందరాచార్యులు ఆధ్వర్యంలో మూలవిరాట్‌ను పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు దర్శించుకుని పాలపొంగళ్లతో మొక్కులు చెల్లించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పి.వెంకట్రావు, సభ్యులు పర్యవేక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 85005 44088 మైలవరం: 80085 74705



స్థానిక ఆత్కూరు క్రాస్ రోడ్డు సమీపంలో వరి పొలాల్లో విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. తక్షణమే మరమ్మతులు చేపట్టండి. - పి.వెంకట్రావు, రైతు

✔ సిబ్బందిని పంపించి స్తంభానికి మరమ్మతులు చేపడతాం. - సీహెచ్ రామ్మోహన్‌రావు, విద్యుత్తు శాఖ సహాయక ఇంజినీర్. - న్యూస్‌టుడే, జి.కొండూరు

స్పందనకు వందనం

★ స్థానిక పంచాయతీలోని చంద్రబాబునగర్ రింగు వద్ద ప్రధాన రహదారి ఎదుట చాలా రోజులుగా చెత్త తొలగించడంలేదన్న స్థానికుల ఫిర్యాదును కార్యదర్శి రఫీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. శనివారం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో చెత్త తొలగింపు చర్యలను చేపట్టారు. - న్యూస్‌టుడే, మైలవరం

★ పట్టణంలోని 2వ వార్డు సచివాలయం పరిధిలో 3వ వార్డులో కల్వర్టులో మురుగు పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందితో తొలగింపజేశారు.

★ పట్టణంలోని 8వ వార్డు సచివాలయం పరిధిలో 14వ వార్డులో ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారిలోని కల్వర్టులో మురుగు నిండి ఇబ్బందికరంగా ఉందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందితో శుభ్రం చేయించారు.

★ పట్టణంలోని 7వ వార్డు సచివాలయం పరిధిలో 13వ వార్డులో మసీదు రోడ్డు ఆర్బీఎం చర్చి సమీపంలో పచ్చిక పెరిగి దోమలు బెడద ఎక్కువైందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందిని పంపి తొలగింపు చర్యలు చేపట్టారు.

★ పట్టణంలోని 9వ వార్డు సచివాలయం పరిధిలో 16 వార్డులో కుమ్మరి బజార్‌లో రహదారిపై చెత్త ఉందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందితో ఊడ్పించి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు, కొణిజెర్ల, నెమలి, ఉమ్మడిదేవరపల్లి, గాదెవారిగూడెం, చింతలనర్వ గ్రామాల్లో కొత్త లైన్ల ఏర్పాటుకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు డిస్కం ఏఈ వి.జగదీష్ తెలిపారు.

21న కుదపలో గ్రామ సభ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని కుదప గ్రామ సచివాలయం వద్ద ఈనెల 21వ తేదీన గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జె.సుశీలదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో కుదపలో జరిగిన రీ సర్వేల్లో రైతుల భూమి వివరాల్లో అవకతవకలున్నా..సరిహద్దు తేడాలు ఉన్నా సభలో అర్జీలు ఇవ్వొచ్చన్నారు. వాటిని పరిశీలించి సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామసభకు మండల సర్వేలు, సంబంధిత అధికారులు పాల్గొంటారన్నారు.

ధరాభారం మోయలేకున్నాం

పెరిగిన కూరగాయల ధరల మోతతో బెంబేలు

మైలవరం, న్యూస్‌టుడే




మైలవరం రైతుబజారులో వినియోగదారులు

గత నెల రోజులుగా కూరగాయల ధరలు పెరుగుతుండటంతో వంటింటి ఖర్చులపై పెద్ద భారాన్ని మోపుతున్నాయి. సెంచరీలకు సమీపంలో ఉన్న ధరలు కొన్నైతే, అర్ధ సెంచరీలు కొట్టినవి మరికొన్ని. దీంతో మధ్యతరగతి నెలవారీ ఖర్చులు చాలా తేడాలు వచ్చాయని ఆయా వర్గాలు ఆవేదన చెందుతున్నాయి. పెరిగిన ధరల నియంత్రణకు రాయితీపై పలురకాల కూరగాయలను అందించాలని ప్రభుత్వం ఆదేశించినా, పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో నేటికీ బహిరంగ మార్కెట్‌లో ధరలు మోతమోగుతున్నాయి.

బోర్డు ఒకటి.. అమ్మేది మరొకటి

అధిక వర్షాలతో పంటలన్నీ పాడవడంతో దిగుబడులు లేక రేట్లు అమాంతం పెరుగుతున్నాయి. టమాట ధరలు ఒకానొక దశలో రూ. 100 కు చేరువవగా, ప్రభుత్వం వెంటనే స్పందించి కిలో రూ.50ల చొప్పున రాయితీపై అందించాలని ఆదేశించింది. అయితే రైతు బజార్లోనూ మాత్రం ఒకటిరెండు రోజులకే పరిమితమవడంతో ప్రైవేటు మార్కెట్‌లో ధరల అధికంగా ఉన్నాయి. ఈ భారాన్ని భరించలేక రైతు బజారులకు వెళ్లే వినియోగదారులకు అక్కడి మోసాలను భరించలేకపోతున్నారు. బోర్డులో ఒక ధర, అమ్మేది మరో ధరగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందిగా ఉంది



గడిచిన నెల రోజులుగా ధరలు పెరిగిపోవడం ఇబ్బందిగా ఉంది. బయట ధరలు ఎక్కువగా ఉన్నాయని రైతు బజారుకు వస్తే, బోర్డులో ఉన్న ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. సరైన చర్యలు లేక రాయితీ కూరగాయలు అందుబాటులో లేవు. - బి.సూర్య, మైలవరం

అందుబాటులోకి తేవాలి



కూరగాయల ధరలన్నీ అధికంగా ఉంటున్నాయి. చాలా రోజులుగా ఇదే విధంగా ఉండడంతో ప్రజలకు ఖర్చులు అధికమవుతున్నాయి. ధరలు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. - కె.రవికుమార్, రుద్రవరం

చర్యలు తీసుకుంటే మంచిది



మార్కెట్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. గతంలో ధరలపై పోరాడిన నాయకులు ముందుకు రావాలి. పెరిగిన ధరలతో కొనాలంటే ఆర్థిక ఇబ్బందులు తప్పడంలేదు. ప్రభుత్వం స్పందించి ధరల తగ్గుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలి. - వి.వెంకటేశ్వరరావు, జి.కొండూరు

ఎన్‌సీసీ స్ఫూర్తితో సేవలు అందించండి

ఇబ్రహీంపట్నం(గ్రామీణం), న్యూస్‌టుడే: ఎన్‌సీసీ శిక్షణ స్ఫూర్తితో దేశానికి సేవలు అందించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ క్యాడెట్లకు సూచించారు. ఎన్‌సీసీ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్యాడెట్లకు ఆయన ఎ- సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్యసాధన తదితర అంశాలను ఆచరణలో పెట్టి లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ బాధ్యులు అక్కల గాంధీతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ బ్యాగ్స్ పంపిణీ

కాచవరం మండల పరిషత్తు విద్యార్థులకు విశ్రాంత ఎలక్ట్రికల్ ఇంజినీరు మహమ్మద్ ఖలీల్‌రహిమాన్ శనివారం అందజేసిన స్నాక్స్ బ్యాగులను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రత్నశ్యాంబాబు, హెచ్‌ఎం నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు ఇర్ఫాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి సీసీ దారులు ప్రారంభిద్దాం



తిరువూరు : వావిలాలలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శంకుస్థాపన చేస్తున్న సిమెంట్ రహదారులను సంక్రాంతి నాటికి ప్రారంభోత్సవం చేసుకుందామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎ.కొండూరు మండలంలో రేపూడి, గొల్లమందల, కంభంపాడు, కోడూరు, మారేపల్లి, పోలిశెట్టిపాడు, గోపాలపురం, జీళ్లకుంట, వల్లంపట్ల, తిరువూరు మండలం వావిలాల, పెద్దవరం, ఎర్రమాడు, గంపలగూడెం మండలం గుళ్లపూడి, సొబ్బాల, లింగాల గ్రామాల్లో శనివారం జరిగిన పల్లె పండగ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా అభివృద్ధి చేయాల్సిన పనుల జాబితాలు సిద్ధం చేస్తే ఆయా శాఖల మంత్రులతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సామాజిక పింఛన్లకు అర్హుల జాబితాలతో పాటు ఇప్పటికే తీసుకుంటున్న వారిలో అనర్హుల జాబితాలు కూడా సిద్ధం చేయాలని ఎన్డీయే కూటమి నాయకులకు సూచించారు. ఆయా మండలాల ఎంపీడీవోలు పి.హరిప్రియ, పీవీఎస్.నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ డి.బాబూరావు, ఏపీవో వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు.

రెండు మండలాల్లో పల్లె పండగ నేడు

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెం మండలంలోని గోసవీడు, అమ్మిరెడ్డిగూడెం, గంపలగూడెం, వినగడప, కొత్తపల్లి, అనుముల్లంక, కనుమూరులో, తిరువూరు మండలం గానుగపాడు, చింతలపాడు, రోలుపడి, మునుకుళ్ల, అక్కపాలెం, ముష్టికుంట్ల, కొమ్మిరెడ్డిపల్లి, ఎరుకోపాడులో ఆదివారం పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తిరువూరు ఎంపీడీవో పీవీఎస్.నాగేశ్వరరావు, గంపలగూడెం ఈవోపీఆర్డీ డి.బాబూరావు తెలిపారు.

చంద్రబాబుతోనే సంక్షేమం సాధ్యం



సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

ఇబ్రహీంపట్నం(గ్రామీణం), న్యూస్‌టుడే: సంపద సృష్టించడం..సంక్షేమం..అభివృద్ధి పథకాలు అమలు చేయడం సీఎం చంద్రబాబు వల్లే సాధ్యమని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. దాములూరు, చిలుకూరు, కాచవరం, కేతనకొండ తదితర నదీ తీరగ్రామాల్లో శనివారం నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేసి మాట్లాడారు. ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలోని పది గ్రామాల్లో రూ.5.11 కోట్లతో 6.16 కిలో మీటర్ల పొడవున 57 రహదారులను సీసీ రోడ్లగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, నియోజకవర్గ బాధ్యుడు అక్కల గాంధీ, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, తెదేపా నాయకులు రాజశేఖర్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.


అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారిణి రాజ్యలక్ష్మి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండలంలోని అధీకృత డీలర్లు రైతులకు విక్రయించే ఎరువులు, పురుగు మందులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని మండల వ్యవసాయాధికారిణి రాజ్యలక్ష్మి ఆదేశించారు. విస్సన్నపేటలోని ఎరువుల దుకాణాల్లో శనివారం ఆమె తనిఖీలు చేశారు. ఎరువుల నిల్వలు, దస్త్రాలు నిర్వహణను పరిశీలించారు. దుకాణాల వద్ద ఎరువులకు సంబంధించిన ధరల పట్టిక కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని దుకాణదారులను హెచ్చరించారు. నాణ్యత పరీక్ష నిమిత్తం దుకాణాల్లో ఎరువులు, పురుగు మందుల నమూనాలను తీసుకున్నారు.

స్వర్గపురి వాహనం కొనుగోలుకు రూ.లక్ష విరాళం



తోసా సభ్యులకు నగదు అందజేస్తున్న దాతలు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం(తోసా) ఆధ్వర్యంలో పోతుల చెరువు వద్ద నిర్మించిన స్వర్గపురికి భౌతికకాయం తరలించేందుకు అవసరమైన వాహనం కొనుగోలుకు పట్టణానికి చెందిన ఆకుల లలితాంబ జ్ఞాపకార్థం భర్త వెంకటేశ్వరరావు, కుమారుడు వెంకట సురేష్‌బాబు శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. అనంతరం దాతలకు తోసా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మధిర శాఖ కాల్వకు 801 క్యూసెక్కుల సాగర్‌జలాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర శాఖ కాల్వకు శనివారం కల్లూరు మండలం కప్పల బంధం నియంత్రిక నుంచి 801 క్యూసెక్కుల సాగర్‌జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్ తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 232 క్యూసెక్కులు చేరగా, దిగువున మేజర్ల వారీగా గంపలగూడెం 20, ఊటుకూరు 35, పెదకొమిర 20, మధిర 10, నిదానపురం 20 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



కంభంపాడు: క్రీడాకారులతో ఉపాధ్యాయులు

కంభంపాడు (ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బాలబాలికలు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం జి.ఆదిశేషు, పీడీ బి.గోపి శనివారం తెలిపారు. విజయవాడలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో 10వ తరగతి విద్యార్థి ఎం.అరవింద్, అండర్-14 బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని పి.వైష్ణవి ఉమ్మడి కృష్ణా జట్లకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. నవంబరులో విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు సదరు విద్యార్థులకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. పాఠశాలకు చెందిన ఎం.సాయిజ్యోతి, పి.వినయ్‌కుమార్ కూడా తుది జట్టులో ప్రతిభ చూపిన అభినందనలు అందుకున్నట్లు చెప్పారు.


చెస్ పోటీలకు..



తిరువూరు : ప్రశంసా పత్రం అందిస్తున్న అధ్యాపకులు

తిరువూరు: జిల్లాలోని నున్న జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలికల విభాగం జిల్లా స్థాయి చెస్ పోటీల్లో తిరువూరు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్ సమీనా ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం పీఎస్ఎన్.రాజు, పీడీ సుకన్య తెలిపారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో జిల్లా జట్టుకు నుంచి తమ విద్యార్థి ప్రాతినిధ్యం వహిస్తుందని శనివారం వెల్లడించారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



కొత్తరెడ్డిగూడెం: ఉయ్యూరు అంజిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఉమా, నాయకులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శనివారం రెడ్డిగూడెం మండలంలో పలువురు తెదేపా కుటుంబ సభ్యులను నాయకులతో కలిసి పరామర్శించారు. కొత్త రెడ్డిగూడెంలో ఉయ్యూరు బోసురెడ్డి కుమారుడు అంజిరెడ్డి ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఇటీవల మరీదు రోశయ్య అకాలమరణం చెందగా వారి కుటుంబీకులను కలిసి సానుభూతి తెలిపారు. అనంతరం రాఘవాపురంలో కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఉయ్యూరు రత్తారెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు జె.వేణుగోపాలరెడ్డి, పి.కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎన్.చెన్నారెడ్డి, సిహెచ్.చందా, ఎం.పోతురాజు, వి.రామోహన్‌రెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, కె.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని చెవుటూరు తెదేపా మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి ఆదాం అల్లుడు దున్నా వెంకటేశ్వరరావు శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శనివారం స్థానిక నాయకులతో కలిసి వెళ్లి మృతుడి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

బకాయిలు చెల్లించండి



సీఈకి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ఎన్టీటీపీఎస్(ఇబ్రహీంపట్నం): కాంట్రాక్టు కార్మికులకు సర్వీసు ఇంసెంటివ్‌తో పాటు 16 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. ఎన్టీటీపీఎస్ ముఖ్య ఇంజినీర్ నాగరాజును కార్మిక సంఘ నాయకులు శనివారం కలిశారు. శాంతియుత నిరసనల్లో భాగంగా నల్లబ్యాడ్జీలు ధరించి సీఈకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్మికులకు గ్రేడ్లు మార్చాలన్నారు. యూనియన్‌కు చెందిన షంషేర్‌వలీ, శివశంకర్ తదితరులు ఉన్నారు.

భక్తితో గంధ మహోత్సవాలు

చీమలపాడు(ఎ.కొండూరు): మండలంలోని చీమలపాడు దర్గాలో పీఠాధిపతి మహ్మద్ ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 'మహ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా గంధ మహోత్సవాలు' శనివారం రాత్రితో ముగిశాయి. వివిధ ప్రదేశాల్లో దర్గాలకు చెందిన ప్రముఖులు పాల్గొని భక్తులకు సందేశమిచ్చారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తుల పంపిణీ



గానుగపాడు పాఠశాలలో దరఖాస్తులతో డీపీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

తిరువూరు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు డీపీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదుపై అవగాహన కల్పించినట్లు సంఘం మండల శాఖ అధ్యక్షుడు పీవీ.రావు తెలిపారు. శనివారం 18 పాఠశాలల్లోని 54 మంది ఉపాధ్యాయుల నుంచి డీపీఆర్టీయూ సభ్యత్వాలు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా సదరు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు ఫామ్-18 దరఖాస్తు ఉచితంగా అందజేసినట్లు పేర్కొన్నారు. నాయకులు ఎస్.రామారావు, జె.శ్రీకృష్ణ, పి.కృష్ణ, ఎం.శ్రీను, జె.మోహన్‌రావు, వి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు నుంచి విజయవాడకు కొత్త బస్సు సర్వీసు



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు ఆర్టీసీ డిపో నుంచి విజయవాడకు కొత్తగా సూపర్ లగ్జరీ అద్దె బస్సును ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ బస్సు ప్రతిరోజు తిరువూరు డిపో నుంచి ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 12.45కి, సాయంత్రం 6.30 గంటలకు, విజయవాడ డిపో నుంచి ఉదయం 9.45కి మధ్యాహ్నం 3.45కి, రాత్రి 9 గంటలకు బయల్దేరుతుందని డిపో మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి

కొండపల్లి, న్యూస్‌టుడే: పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని టీఎన్‌టీయూసీ జోన్-3 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్ కోరారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కొండపల్లి ఐడీఏలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును రాజేంద్రప్రసాద్‌కు వేయాలని కోరారు. ఓటు నమోదు ప్రక్రియ ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో చేసే అవకాశం మరో పక్షం రోజులు ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శివ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు ఇందిరానగర్ ప్రాంతంలో అత్తామామలైన మర్రివాసి ధనమ్మ, చెంచుకృష్ణలపై ఈ నెల 13న అల్లుడు గుత్తి సుబ్రహ్మణ్యం, మరికొందరితో కలిసి దాడి చేసిన ఘటనలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. మామ చెంచుకృష్ణ, అల్లుడు సుబ్రహ్మణ్యం కలిసి కొన్నేళ్ల క్రితం రమేష్ అనే వ్యక్తికి రూ.20 లక్షల నగదు అప్పుగా ఇచ్చారు. అప్పు చెల్లించలేకపోయిన అతను గంపలగూడెంలోని తన ఇంటిని వీరిద్దరికీ రాసి ఇచ్చారు. ఆ ఇంటిని చెంచుకృష్ణకు తెలియకుండా సుబ్రహ్మణ్యం అమ్మేశాడు. దీంతో చెంచుకృష్ణ, సుబ్రహ్మణ్యంల మధ్య నగదు విషయమై గొడవలు జరిగాయి. ఈ క్రమంలో కుమార్తె మహాలక్ష్మితోనూ చెంచుకృష్ణ గొడవ పడ్డాడు. మామకి నగదు ఇవ్వకూడదనే ఉద్దేశంతో ఈ నెల 13వ తేదీ తన బంధువులైన ఉమ్మడి కృష్ణా జిల్లా విస్సన్నపేటకు చెందిన గుత్తి మనోహర్, గుత్తి విజయ్, గుత్తి భాస్కర్, గుత్తి సురేష్, గుత్తి రాజేష్, నలబాయి నరసింహలతో కలిసి సుబ్రహ్మణ్యం గూడూరుకి వచ్చి అత్తమామలు చెంచుకృష్ణ, ధనమ్మ, బావ మరిది చెంచురామయ్యలపై రాడ్లతో దాడి చేసి, తీవ్రంగా గాయపరిచారు. ఈ మేరకు బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. గూడూరు రైల్వే పార్సిల్ కార్యాలయం వద్ద నిందితులున్నారనే సమాచారంతో పోలీసులు సుబ్రహ్మణ్యంతో పాటు విజయ్, భాస్కర్, సురేష్, రాజేష్, నరసింహలను శనివారం అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు మనోహర్ పరారీలో ఉన్నాడని, అరెస్ట్ చేసిన వారిని కోర్టులో హాజరు పరుచనున్నట్లు సీఐ తెలిపారు. ఎస్సైలు సుబ్రహ్మణ్యంరాజు, గోపాల్ యాదవ్, సిబ్బంది చిరంజీవులు, సురేష్, నాగేంద్ర, సతీస్, మధు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

పేట మున్సిపాలిటీలో మారిన బలాబలాలు

కూటమిలో 29 మంది..వైకాపాలో ఇద్దరు


ఉదయభానుతో జనసేనలో చేరిన కౌన్సిలర్లు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పురపాలకసంఘం కౌన్సిల్ బలాబలాలు తారుమారయ్యాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైకాపా పాలకపక్షంగా ఉన్న కౌన్సిల్‌లో ఇప్పుడు ఆపార్టీకి ఇద్దరు సభ్యులే మిగిలారు. గత నెలలో మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర సహా నలుగురు వైకాపా కౌన్సిలర్లు తెదేపాలో చేరడంతో పాలకపక్ష హోదా తెదేపాకు సంక్రమించింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైకాపాను వీడి జనసేనలో చేరడంతో ఆయనతోపాటు 10 మంది వైకాపా కౌన్సిలర్లు బయటకు వచ్చారు. శనివారం వారు జనసేనాధినేత పవన్‌కల్యాణ్ సమక్షంలో ఆపార్టీలో చేరారు. వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కొలగాని రాము, సత్తార్, సాదుపాటి రాజు, మోరే సరస్వతి, పాశాలపాటి సుందరమ్మ, కాశీ అనురాధ, కాటగాని శివకుమారి, తన్నీరు నాగమణి, షేక్ సిరాజున్, పందుల రోశయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు, చైతన్య శర్మతోపాటు పలువురు నాయకులు పార్టీలో చేరారు. మొత్తం 31 మంది కౌన్సిలర్లలో ఛైర్మన్‌తోపాటు 18 మంది కౌన్సిలర్లు తెదేపాలో, ఒక వైస్‌ఛైర్మన్‌తోపాటు 9 మంది కౌన్సిలర్లు జనసేనలో ఉండగా, మరో వైస్‌ఛైర్మన్, ఒక కౌన్సిలర్ వైకాపాలో ఉన్నారు. ముగ్గురు కో-ఆప్షన్ సభ్యుల్లో జుబేర్ వైకాపాలో ఉండగా, చైతన్య, ఖాదర్‌బాబు జనసేనలో ఉన్నారు.

నేడు ప్రజాదర్బార్

చందర్లపాడు, న్యూస్‌టుడే: చందర్లపాడులో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేడు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు శనివారం తెలిపారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేస్తారని చెప్పారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు

నందిగామ, వీరులపాడు, కంచికచర్ల, న్యూస్‌టుడే: రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ నెల 21 (సోమవారం) నుంచి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు నందిగామ, వీరులపాడు, కంచికచర్ల తహసీల్దార్లు సురేష్, షేక్ హుస్సేన్, జాహ్నవి శనివారం తెలిపారు. ఆ భూములకు సంబంధించిన పలు రకాల వివాదాలపై ప్రజలు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు.

నందిగామ మండలంలో.. 21న పల్లగిరి, 23న చందాపురం, 24న అంబారుపేట, 25న జొన్నలగడ్డ, 26న రామిరెడ్డిపల్లి, 28న రుద్రవరం, 29న తొర్రగుడిపాడు, 30న కరగంటి వారి కంచెల, నవంబరు 1న మునగచర్ల, 2న గోళ్లమూడి, 3న లింగాలపాడు, 4న కేతవీరునిపాడు, 5న సత్యవరం, 6న ఆడివిరావులపాడు, 7న ఐతవరం, 8న దాములూరు, 9న తక్కెళ్లపాడు.

వీరులపాడులో.. 21న వీరులపాడు, 22న రామాపురం, 23న పొన్నవరం, 24న చౌటపల్లి, 25న జోడవరం, 26న జగన్నాధపురం, 28న దాచవరం, 30న వి.అన్నవరం, నవంబరు 1న దొడ్డదేవరపాడు, 2న కొణతాలపల్లి, 4న చట్టన్నవరం, 5న అల్లూరు, 6న చెన్నారావుపాలెం, 7న లక్ష్మీపురం, 8న నరసింహారావుపాలెం, 11న గూడెం మాధవరం, 12న పెద్దాపురం, 13న వరంలూరు, 14న తాటిగుమ్మి, 15న జమ్మవరం, 16న పొన్నవరం.

కంచికచర్లలో.. 21న పరిటాల, 23న పెండ్యాల, 24న పేరకలపాడు, 26 న మున్నలూరు, 28న చెవిటికల్లు.

జగ్గయ్యపేటలో... జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 21 నుంచి రీ-సర్వేపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. 21న షేర్ మహమ్మద్‌పేట, 23న భూచవరం(గండ్రాయి-2), రావికంపాడు(షేర్‌మహమ్మద్‌పేట-2), 25న రావిరాల, 29న బలుసుపాడు, 30న మల్కాపురం, వచ్చే నెల 1న గౌరవరం, 2న త్రిపురవరం, 4న కె.అగ్రహారం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పల్లెల సమగ్ర అభివృద్ధికి కృషి


లింగగూడెంలో సిమెంటు రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నాయకులు

పెనుగంచిప్రోలు: పల్లెల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. 'పల్లె పండగ' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సిమెంటు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. అనిగండ్లపాడులో రూ.50 లక్షలు, కొల్లికుళ్లలో రూ.15 లక్షలు, సుబ్బాయిగూడెంలో రూ.10 లక్షలు, లింగగూడెంలో రూ.15 లక్షల వ్యయంతో డ్రెయిన్లు, సిమెంటు రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. పనులు సంక్రాంతి నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. వైకాపా పాలనలో పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీలకు సమృద్ధిగా నిధులిచ్చి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించేందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పని చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు చింతల సీతారామయ్య, నాయకులు వి.శ్రీనివాస్, అత్తులూరి అచ్యుతరావు, జిల్లేపల్లి సుధీర్‌బాబు, మురుకుట్ల వెంకటేశ్వరరావు, మాదినేని వెంకట్రావ్, శివ, సర్పంచులు బి.జ్యోతి, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతకు మసి.. రహదారులు నాసి

గత ప్రభుత్వంలో చేసిన పనుల్లో డొల్లతనం
రోడ్లు గుంతలమయమై రాకపోకలకు ఇబ్బంది

నందిగామ, న్యూస్‌టుడే

నందిగామలో వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రధాన రహదారుల విస్తరణ పేరుతో చేసిన నాసిరకం పనులతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఏడాది కూడా పూర్తి కాకుండానే రహదారులు గుంతలమయంగా మారాయి. సీఎస్‌ఆర్ నిధులతో చేపట్టిన పనుల్లో ప్రస్తుతం డొల్లతనం కనిపిస్తోంది. సీఎస్‌ఆర్ నిధులు స్థానిక పురపాలక సంఘానికి జమ చేయకుండా ఇష్టానుసారం పనులు చేశారు. ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రోడ్లు నిర్మిస్తున్నట్లు అప్పటి వైకాపా ముఖ్య ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పారు. ఆయా పనుల వల్ల నేడు ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.


అధ్వానంగా రామన్నపేట మార్గం


గాంధీ సెంటర్‌లో ఇలా...

పరిస్థితి ఇదీ..

★ నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే గాంధీ సెంటర్‌లో రోడ్డుపై గుంతలు పడ్డాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో నాసిరకంగా రోడ్డు నిర్మించారనడానికి మహాత్ముడే సాక్షి.

★ గాంధీ సెంటర్ నుంచి రామన్నపేట వైపు, చందర్లపాడు వైపు హైవే బైపాస్ వరకు రహదారులు విస్తరించారు. రోడ్డుకి ఇరువైపులా దశాబ్దాలుగా ఉన్న వృక్షాలు తొలగించారు. సీఎస్‌ఆర్ నిధులతో హడావుడిగా నాసిరకం పనులు చేశారు. పూర్తి స్థాయిలో రోడ్డు విస్తరణ చేయలేదు. ఫలితంగా రోడ్ల స్వరూపం పోయింది. సెంట్రల్ డివైడర్ పనులు అడ్డదిడ్డంగా చేశారు. కొన్ని చోట్ల నిర్మాణాలు చేయలేదు. ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, అధికారుల పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారం చేశారు.

★ రామన్నపేట రోడ్డులో వాహనాల రాకపోకలకు వీలుకాని పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి చందర్లపాడు రోడ్డులోనూ ఉంది. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సెంట్రల్ డివైడర్ నిర్మాణానికి రోడ్డుపై ఇష్టానుసారం యంత్రాలతో తవ్వేశారు. రామన్నపేట రోడ్డుకి ఇరుపక్కలా డ్రెయిన్లు నిర్మించలేదు. మురుగు రోడ్లపైకి వస్తోంది. వర్షం కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతోంది. వెంటనే అధికారులు గుంతలకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కూటమి పాలనలో గ్రామాల ప్రగతి బాట



ఎమ్మెల్యే సౌమ్య సమక్షంలో తెదేపాలో చేరిన చౌటపల్లి సర్పంచి పుల్లయ్య

చౌటపల్లి(వీరులపాడు): రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. చౌటపల్లిలో శనివారం నిర్వహించిన 'పల్లె పండగ' కార్యక్రమంలో గ్రామ సర్పంచి పల్లెపోగు పుల్లయ్య ఎమ్మెల్యే సమక్షంలో తెదేపాలో చేరారు. సౌమ్య మాట్లాడుతూ.. వైకాపా పాలనలో పంచాయతీ పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని, పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. కూటమి పాలనలో గ్రామాల ప్రగతిని చూసి వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పుల్లయ్య ఎమ్మెల్యే సత్కరించారు. నాయకులు గురిజాల అజయ్‌కుమార్, కొండ్రగుంట శ్రీనివాస కుమార్, దొడ్డపనేని రంగారావు, కొండవీటి నాగేశ్వరరావు, గురిజాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు

వీరులపాడు, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధికి దూరంగా ఉన్న పల్లెల ముఖ చిత్రాన్ని మార్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. 'పల్లె పండగ' కార్యక్రమాల్లో భాగంగా పెద్దాపురం, జయంతి, చౌటపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. పెద్దాపురం గ్రామంలో గ్రామస్థులు దారి పొడవున పూలు పరిచి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పెద్దాపురం, జయంతి, చౌటపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న సీసీ రహదారులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించాలని వినతి


ఆర్డీవో కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం ఇస్తున్న భాజపా నాయకులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల జాతీయ రహదారి పక్కన స్థానిక పాత హోండా షోరూం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని స్థానిక మహిళలు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, ఆలయం, జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేసిన దుకాణంపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడం లేదని తెలిపారు. వెంటనే మద్యం దుకాణం తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నందిగామలో...

నందిగామ: స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన స్థలంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్థానిక పాత బస్టాండు వద్ద శుక్రవారం రాత్రి మద్యం దుకాణం ఏర్పాటును దేవాదాయశాఖ అధికారులు అడ్డుకుని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అనంతరం బోర్డు తొలగించి మద్యం దుకాణాన్ని నిర్వాహకులు ప్రారంభించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తొర్లికొండ సీతారామయ్య, నాయకులు కేదారేశ్వర శర్మ, సాంబశివరావు, మునగంటి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం నేడు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: మైనార్టీ హక్కుల పోరాట సమితికి నూతనంగా ఏర్పడిన నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు షేక్ ఇషాక్, సాలెమ్, అజీజ్, ఫయాజ్‌లు తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్సీ తొండపు జనార్దన్‌ను కలిసి నూతన కమిటీ వివరాలను అందజేస్తూ వైద్య శిబిరానికి ఆహ్వానించారు.

'అధిక ధరలకు టమాటాల విక్రయం'

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట రైతుబజార్లో రాయితీ ధరలు ప్రజలకు అందడం లేదని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్నా పేర్కొన్నారు. శనివారం సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసిన వీడియోలో ఆయన జగ్గయ్యపేట రైతుబజార్లో టమాటాలను నందిగామ రైతుబజార్ కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.

ఉచిత ఇసుకను అమలు చేయాలి

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: ఎన్డీయే కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఉచిత ఇసుకపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ జుజ్జూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన నిర్వహించిన నాయకులు అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు సరైన ఉపాధి లేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట కల్యాణ్, చాట్ల రవి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి గదులు.. విద్యార్థుల అవస్థలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే


మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్తి కాని భవనం

మన బడి నాడు-నేడు రెండో దశ పనులు పూర్తవ్వక విద్యార్థులకు తరగతి గదుల వెతలు తీరడం లేదు. విద్యార్థుల సంఖ్య ప్రకారం తరగతి గదులు లేక విద్యా బోధనకు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటంగా నాడు-నేడు పనులు ప్రారంభించి నిధులు ఇవ్వకపోవడంతో అదనపు తరగతి గదుల నిర్మాణాలు సగంలో నిలిచిపోయాయి.

కొన్ని పాఠశాలల్లో..

★ నందిగామ నియోజకవర్గంలో నాడు-నేడు రెండో దశ పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయి. నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.1.30 కోట్లతో 11 అదనపు తరగతి గదులు నిర్మించారు. వాటికి తలుపులు, కిటికీలు ఏర్పాటు చేయాలి. ఇక్కడ 1100 మంది విద్యార్థులు చదువుతున్నారు. అసంపూర్తి గదుల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు.

★ మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు నుంచి పదో తరగతి వరకు 400 మంది విద్యార్థులు చదువుతున్నారు. నాడు-నేడు రెండో దశలో రూ.1.09 కోట్లతో ఎనిమిది గదులు నిర్మించారు. అందులో రూ.64 లక్షల విలువైన పనులే పూర్తి చేశారు. ప్లాస్టరింగ్, తలుపులు, కిటికీలు, విద్యుద్దీకరణ చేయడానికి నిధులు లేక పనులు ఆగిపోయాయి. సిమెంటు కట్టలు గడ్డ కట్టిపోతున్నాయి. ఒక్కో గదిలో 50 మంది విద్యార్థులను కూర్చోబెట్టాల్సి వస్తోంది.

★ వీరులపాడు మండలంలోని అయిదు పాఠశాలల్లో రూ.14.07 కోట్లతో 12 తరగతి గదులు నిర్మించాలి. అందులో మూడు పూర్తికాగా.. తొమ్మిదింటికి చిన్న పనులు చేయాలి. రంగులు వేయించాలి.

★ చందర్లపాడు మండలంలోని 15 పాఠశాలల్లో రూ.5.12 కోట్లతో 41 తరగతి గదులు నిర్మించాలి. 16 గదుల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. 25 గదులకు కిటికీలు, తలుపులు ఏర్పాటు చేయాలి. నిర్మాణాలు పూర్తవ్వక విద్యార్థులు ఇరుకు గదుల్లో కూర్చొని అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గదుల నిర్మాణం పూర్తి చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అధికారులు ఏమన్నారంటే..

వీరులపాడు, చందర్లపాడు, నందిగామ మండలాల ఏఈలు ప్రేమకుమార్, ప్రసాద్ మాట్లాడుతూ నాడు-నేడు రెండో దశ పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయగానే పెండింగ్ పనులు పూర్తి చేయిస్తామని వెల్లడించారు.

పాఠశాలకు విద్యా సామగ్రి వితరణ


ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న దాత గుత్తా కృష్ణమూర్తి

వత్సవాయి, న్యూస్‌టుడే: వత్సవాయి జడ్పీ హైస్కూల్ పూర్వవిద్యార్థి గుత్తా కృష్ణమూర్తి తాను చదువుకున్న పాఠశాలకు శనివారం రూ.1.50 లక్షల విలువైన విద్యా సామగ్రిని విరాళంగా అందజేశారు. ఆయన తల్లిదండ్రులు గుత్తా నారాయణ, అన్నపూర్ణమ్మ, భార్య సుశీల జ్ఞాపకార్థం వీటిని అందించారు. చదువులో ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతులు అందించారు. గతేడాది ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో దాత కుమారుడు గుత్తా శ్రీనివాస్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

పటమట, న్యూస్‌టుడే: ప్రజల తరపున పోరాడేందుకు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రేణులు కృషి చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. శనివారం గురునానక్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాకు చెందిన పార్టీ నేతలు ఆయన్ని కలిసి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన నాయకులు పార్టీ కోసం ప్రతి రోజు కొంత సమయం కేటాయించాలని సూచించారు. అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉదయభానుని కలిసిన వారిలో నందిగామ నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి రమాదేవి, నాయకులు కొవ్వూరు కిరణ్, కె.రమారావు, వి.సుధాకర్, బి.జయరాజు, పసుపులేటి నరేష్ పాల్గొన్నారు.

సత్తెమ్మతల్లి దేవాలయ వార్షికోత్సవం


గుడి వద్ద హోమం నిర్వహిస్తున్న ప్రతినిధులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న సత్తెమ్మతల్లి దేవాలయం 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం నుంచి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన జరిగింది.

వెండి పళ్లెం బహూకరణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవాలయానికి సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం భవానీనగర్‌కు చెందిన యల్లా చెంచురామయ్య, భద్రమ్మ దంపతులు 530 గ్రాముల వెండి పళ్లెం, రెండు గిన్నెలను శనివారం బహూకరించారు. వాటిని ఆలయ ఈవో కిశోర్‌కుమార్ అందుకొని దాతలను అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సహకార సంఘం సీఈవో కొండలు శర్మ, ఆలయ అధికారులు పాల్గొన్నారు.


మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

రాజ్యలక్ష్మి అమ్మవారికి పల్లకీ సేవ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వేదాద్రి కృష్ణానదీ తీరంలో వెలిసిన శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు పల్లకీసేవ నిర్వహించారు. అమ్మవారికి అఖండ దీపం వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు వేదాంతం శేషాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు జయప్రదానికి పిలుపు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైతు, కౌలురైతు సంఘం నాయకులు

వీరులపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగ సమస్యలపై ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు కోరారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శనివారం స్థానిక సీపీఐ నాయకులతో కలిసి వీరులపాడులో ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస మద్దతు ధరల చట్టం అమలు చేయాలని, కేరళ తరహాలో రుణ విభజన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కోడూరి పిచ్చేశ్వరరావు, వట్టికొండ చంద్రమోహన్, పార్థసారథి, సత్యం, భగీరథ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ

క్వారీయింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: పరిటాల సమీపంలో బి.త్రివిక్రమ్ క్వారీ, ఆజాద్ క్వారీలు నూతనంగా మైనింగ్ కోసం కాలుష్య నియంత్రణ మండలికి దరఖాస్తు చేసుకోగా, శనివారం బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పరిటాలలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు మాట్లాడుతూ... క్వారీ యజమానులు సరైన నిబంధనలు పాటించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపించారు. ఇళ్లు బీటలు వారుతున్నాయని, కాలుష్యంతో ఆరోగ్య పరమైన ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. గ్రామస్థులు తెలిపిన అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. ఆర్డీవో కె.బాలకృష్ణ, కాలుష్య నియంత్రణ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'పింఛన్ల తొలగింపు సరికాదు'

కంచికచర్ల, న్యూస్‌టుడే: అనర్హత చూపిస్తూ... రాజకీయ కారణాలతో డప్పు, చర్మకారుల పింఛన్లు తొలగింపునకు కుట్ర చేయడం సరికాదని పలు రాజకీయ పార్టీల నాయకులు, పింఛనుదారులు అన్నారు. అర్హతలు నిరూపించుకోవాలంటూ కొన్ని గ్రామాల డప్పు, చర్మకారులకు అధికారులు నోటీసులు జారీ చేయడంపై స్థానిక తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల వద్ద వారు శనివారం నిరసన వ్యక్తం చేశారు. పింఛను తొలగించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు వినతిపత్రం అందజేసిన తరువాత డప్పు వాయించుకుంటూ ప్రదర్శనగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. జడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, వైకాపా నాయకులు, పింఛనుదారులు పాల్గొన్నారు.

విజయవాడ తూర్పు

ప్రతిభ చాటారు.. బహుమతి పట్టారు




విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ పి.మాధవీలత, డీన్ శివ, పోటీలో పాల్గొన్న చిన్నారులు

పటమట, న్యూస్‌టుడే: పటమట లంక లోని శ్రీచైతన్య పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు.. విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో విజేతలుగా నిలిచిన సి.హెచ్.సాయి మనస్వి(9వ తరగతి), పి.ఈక్షిత(9వ తరగతి), టి.మల్లికార్జున్(8వ తరగతి)లకు ప్రిన్సిపల్ పి.మాధవీలత, డీన్ శివ బహుమతులు అందజేశారు.

క్రిస్టియన్ భవన్‌కు నిధుల కేటాయింపు హర్షణీయం

పటమట, న్యూస్‌టుడే: క్రైస్తవుల సమస్యలపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు క్రిస్టియన్ భవన్‌కు రూ.10 కోట్లు కేటాయించడం హర్షణీయమని తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ... గత తెదేపా ప్రభుత్వంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి గుంటూరులో రెండు ఎకరాల స్థలంతో పాటు రూ.16 కోట్లు కేటాయిస్తే సుమారు 90 శాతం నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో మిగిలిన 10 శాతం పనులు చేయలేకపోయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం క్రైస్తవ సమస్యలపై సీఎం సమీక్ష నిర్వహించి క్రిస్టియన్ భవన్‌కు రెండో విడత రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. చంద్రబాబుకు క్రైస్తవులందరూ అండగా ఉంటారని అన్నారు. క్రిస్టియన్ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి సుహాసిని, నాయకుడు చార్లెస్ పాల్గొన్నారు.

తూకంలో మోసం... తనిఖీలు శూన్యం

పటమట, న్యూస్‌టుడే

- దర్శిపేటకు చెందిన రమణ మూర్తి గత ఆదివారం చేపలు కొనేందుకు పటమటలంక మార్కెట్‌కు వెళ్లారు. మూడు కిలోల చేపలు కొన్నారు. వాటిని శుభ్రం చేయించిన తర్వాత తూకం చూడగా 1700 గ్రాములు వచ్చింది. ఆ చేపలు తీసుకుని అమ్మిన మహిళ దగ్గరకు వెళ్లి ప్రశ్నించగా.. తమకేం తెలియదని, చేపలు శుభ్రం చేసేటప్పుడు తరుగు పోయి ఉంటుందని సమాధానం ఇచ్చింది.
- పటమటకు చెందిన నాగరాజు చేపలు కొనడానికి పటమటలంక మార్కెట్‌కు వెళ్లారు. రెండు కిలోల చేపలు తీసుకున్నారు. తూకంలో తేడా ఉందనే అనుమానంతో సమీప మాంసం దుకాణంలో కాటా పెట్టగా.. 1.6 కిలోలే ఉంది. దానిపై ప్రశ్నిస్తే.. తాను విక్రయించింది 1.6 కిలోలేనని మహిళ సమాధానమిచ్చింది. నాగరాజు గట్టిగా అడిగితే సమీప దుకాణదారులు ఏకమై వాగ్వాదానికి దిగారు.

పటమట లంక చేపల మార్కెట్‌పై వీఎంసీ, తూనికలు, కొలతల శాఖ అధికారులు పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా వినియోగదారుల జేబులకు చిల్లు పడుతోంది. తుకాల్లో మోసాన్ని గుర్తించి వినియోగదారులు ప్రశ్నిస్తే అమ్మకందారులు ఏకమై గొడవకు దిగడం పరిపాటిగా మారింది. తుకాల్లో మోసం జరుగుతోందని తూనికలు, కొలతల శాఖ అధికారులకు తెలిసినా తనిఖీలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప అటువైపు చూడటం లేదని వినియోగదారులు మండిపడుతున్నారు.



పటమటలంక చేపల మార్కెట్

దుర్వాసనతో ఇబ్బంది

గురునానక్ కాలనీ, పటమట, బెంజ్ సర్కిల్, రామలింగేశ్వర్‌నగర్, యనమలకుదురు, రాణిగారితోట తదితర ప్రాంతాల ప్రజలకు ఈ మార్కెట్టే అందుబాటులో ఉంటుంది. సాధారణ రోజుల్లో రోజుకి సుమారు టన్ను చేపలు అమ్ముడైతే, ఆదివారం 4 టన్నులపైనే అమ్ముతారు. వాటిని శుభ్రం చేయడానికి కిలోకి రూ.20 చొప్పున తీసుకుంటారు. మార్కెట్ పక్కనుంచే వెళ్తున్న బందరు కాలువలో చేపల వ్యర్థాలన్నీ పడేస్తున్నారు. ఫలితంగా తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.

☛ మార్కెట్‌తో పాటు బయట కూడా చేపలు విక్రయిస్తున్నారు. ఫలితంగా వినియోగదారుల వాహనాలు నిలపడానికి స్థలం లేక ఎన్టీఆర్ సర్కిల్ వైపు వెళ్లి ప్రధాన రహదారిపై పెడుతున్నారు. వారాంతరాల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. సమీప ఇరిగేషన్ స్థలంలో చేపల మార్కెట్ నిర్మించాలని, లేదంటే వాహనాల పార్కింగ్‌కు కేటాయించాలని ఇటీవల స్థానికులు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి తూకంలో మోసాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో డ్రోన్ల ప్రదర్శన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కృష్ణానది తీరంలో డ్రోన్ల షో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంలో పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ నెల 22న భవానీపురం ప్రాంతంలో నిర్వహిస్తున్న డ్రోన్ల షో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పున్నమి ఘాట్, బొబ్బూరి గ్రౌండ్స్ ప్రాంతంలో ప్రదర్శన నిర్వహిస్తున్నందున పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఘాట్ల వద్ద గతంలో ఏర్పాటు చేసిన రైలింగ్ ధ్వంసమైనందున సరి చేయాలని సూచించారు. మొక్కలు ఏర్పాటు చేసి ఆహ్లాదంగా ఆ ప్రాంతాన్ని మార్చాలని తెలిపారు. అధికారులు జీవీజీఎస్వీ ప్రసాద్, శ్రీనాథ్‌రెడ్డి, సురేష్‌బాబు, బేగ్, పి.సత్యనారాయణ, లత, ఎస్వీఎస్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక సీనరేజి రద్దుతో మేలు



వ్యాయామ పరికరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: వైకాపా ఐదేళ్ల పాలనలో కుదేలైన నిర్మాణ రంగం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన ఇసుక సీనరేజి రద్దుతో పుంజుకుంటుందని, ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఎనిమిదో డివిజన్ ఆచార్య రంగా నగర్‌లో సుమారు రూ.12.50 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కును శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్, ప్రజాప్రతినిధులు, నాయకులు ఇసుక విక్రయించి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించి సమర్థంగా అమలు చేస్తోందని తెలియజేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు, భవన నిర్మాణదారుల నుంచి చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, నాయకులు మల్లెల రామకృష్ణ, లింగా కృష్ణశంకర్, వీరపనేని అరుణ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన తెదేపా నాయకుడు బొద్దూరు వీరారెడ్డికి ఎమ్మెల్యే రూ.20 వేల ఆర్థిక సాయం చేశారు.

'ప్రజలపై విద్యుత్తు భారం మోపితే సహించం'

కృష్ణలంక, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీల పెంపు పెంపు, అవినీతికి పాల్పడిందని కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే... కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్తు భారం మోపేందుకు సిద్ధమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ ఆరోపించారు. ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.8114 కోట్ల భారం ప్రజలపై మోపేందుకు సిద్ధమవడాన్ని నిరసిస్తూ సీపీఎం నాయకులు రాణిగారితోట సెంటర్లో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022-23 సంవత్సరంలో వాడుకున్న విద్యుత్తుకు ట్రూఅప్ ఛార్జీ పేరుతో ఇప్పుడు వసూళ్లకు పాల్పడితే సహించమని అన్నారు. ఎన్నికల సమయంలో విద్యుత్తు ఛార్జీలు పెంచమంటూ హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. నాయకులు పి.కృష్ణ, టి.చంద్రశేఖర్, కోరాడ రమణ, గురుమూర్తి, నాగేశ్వరరావు, కృష్ణ, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాణిగారితోట సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

సాంకేతిక నైపుణ్యాల పెంపుతో ఉపాధి




మాట్లాడుతున్న దుర్గ, వేదికపై రాజేష్, రమేష్ తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): మారుతున్న ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటేనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని, జీవితంలోనూ ఉన్నత స్థానానికి వెళ్తారని ఐటీ వర్సిటీ వ్యవస్థాపకుడు గదిరాజు దుర్గ అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పీజీ కోర్సులో నూతనంగా చేరే విద్యార్థులకు డిగ్రీ నుంచి పీజీలోకి వచ్చే మార్పులు, చేర్పులు, విద్యావిధానం, మెలకువలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకుంటే ఏదైనా సాధిస్తామని, దృష్టి సారించి విద్యాపరంగా, సాంకేతికంగా పట్టు సాధించాలని సూచించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు బేబి ప్రియాంక, సాయి మృదుల రేఖ, ప్రిన్సిపల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, కంప్యూటర్ సైన్స్‌విభాగాధిపతి టీఎస్ రవికిరణ్, సామ్రాట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

పటమట, న్యూస్‌టుడే: ప్రజల తరఫున పోరాడేందుకు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రేణులు కృషి చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. శనివారం గురునానక్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాకు చెందిన పార్టీ నేతలు ఆయన్ని కలిసి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన నాయకులు పార్టీ కోసం ప్రతి రోజు కొంత సమయం కేటాయించాలని సూచించారు. అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉదయభానుని కలిసిన వారిలో నందిగామ నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి రమాదేవి, నాయకులు కొవ్వూరు కిరణ్, కె.రమారావు, వి.సుధాకర్, బి.జయరాజు, పసుపులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉదయభానును సత్కరిస్తున్న నాయకులు

వైభవంగా శత చండీ యాగం

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ): పాలిక్లినిక్‌రోడ్డులోని నలంద విద్యానికేతన్ మైదానంలో శ్రీవిద్యా దత్తసాయిపీఠం ఆధ్వర్యంలో శత చండీయాగాన్ని శనివారం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, వాస్తు క్షేత్రపాలక, నవగ్రహ, నవచండీ కలశస్థాపన, ప్రధానహోమగుండ అగ్నిస్థాపన తదితర పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి, అమ్మవార్ల ప్రతిమలను ఏర్పాటు చేశారు.



పూజలు చేస్తున్న దంపతులు

మృతదేహం స్వాధీనం

కృష్ణలంక, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు... సీతమ్మవారి పాదాల సెంటర్ సమీపంలోని కృష్ణానదిలో శనివారం మృతదేహం తేలియాడుతుండటాన్ని గమనించి సమీపంలోని వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి మగ వ్యక్తిగా నిర్ధారించారు. మృతుడు ఎవరు? ఏ ప్రాంతానికి చెందిన వాడు తదితర వివరాలు లభించలేదు. వయసు సుమారు 35-40 ఏళ్ల మధ్య ఉంటుంది. నీలి రంగు జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

నిబంధనలు పాటించకపోతే జరిమానా

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడపాలని లేకపోతే జరిమానాలు విధిస్తామని ట్రాఫిక్ సీఐ రవికుమార్ హెచ్చరించారు. రహదారులపై ఆటోలు ఎక్కడపడితే అక్కడ ఆపడం, వేగంగా నడపడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడంపై 'ఈనాడు'లో 'అడ్డదిడ్డంగా ఆటోలు ..ప్రజలకు అవస్థలు' అనే శీర్షికతో ఈ నెల 19న కథనం ప్రచురితమైంది. స్పందించిన సీఐ బెంజిసర్కిల్‌లో ఆటో డ్రైవర్లతో సమావేశాన్ని నిర్వహించారు. వేగంగా నడపడం, కూడళ్లలో నిలపడం, దురుసు ప్రవర్తన తదితర అంశాలపై ప్రయాణికులు, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వాటిని మార్చుకోకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు సూచనలిస్తున్న సీఐ రవికుమార్

స్పందనకు వందనం

ఆక్రమణల తొలగింపు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రధాన, అంతర్గత రహదారుల పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి నగరపాలక సంస్థ పేవర్ బ్రిక్స్ ఏర్పాటు చేసింది. చిరు వ్యాపారులు వాటిపై వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కొంత మంది బండ్లు పార్కింగ్ చేసుకోవడానికి వినియోగిస్తున్నారు. దీనిపై 'ఈనాడు'లో 'రూ.కోట్ల వ్యయం.. నెరవేరని లక్ష్యం' శీర్షికన ఈ నెల 18న కథనం ప్రచురితమైంది. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపించి పాలిక్లినిక్‌రోడ్డులో ఆక్రమణలు తొలగించారు. అక్కడ నిలిపిన బండ్లు, దుకాణాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలించారు.



పేవర్ బ్రిక్స్‌పై ఉన్న తోపుడు బండ్లను వాహనంపైకి ఎక్కిస్తున్న సిబ్బంది

ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న చంద్రమౌళి, పక్కన పొట్లూరి భాస్కరరావు తదితరులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధే లక్ష్యమని సిడ్బీ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం జనరల్ మేనేజర్ వి.చంద్రమౌళి అన్నారు. విజయవాడ ఎంజీ రోడ్డులోని ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ కార్యాలయంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక రంగాన్ని ఎంతో ప్రోత్సహిస్తున్నాయని, నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారికి ఇచ్చే అనుమతులు, రాయితీలు తదితర అంశాల గురించి వివరించారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ... దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో, ఉపాధి కల్పనలో ఎంఎస్ఎంఈ రంగం ఎంతో కీలకమని అన్నారు. విశ్వకర్మ గోల్డ్‌స్మిత్ డైరెక్టర్ డి.శ్రీనివాసరావు, విశ్వరూప్‌గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం బడుగు సాంబయ్య, ఎంఎస్ఎంఈ డీఈఓ డీవీఎస్ఆర్ మూర్తి, సిడ్బీ అధికారులు టి.విద్యాసాగర్, పి.రాజేంద్రప్రసాద్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులోని బీఆర్ స్టేడియంలో ఈ నెల 17, 18వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు పతకాలు కైవసం చేసుకున్నారని ఉమ్మడి కృష్ణా జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం కార్యదర్శి బి.బాబూరావు తెలిపారు. క్రీడాకారులంతా మొగల్రాజపురంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లోని జిమ్నాజియమ్‌లో కోచ్ వై.రామ్మోహన్‌రావు పర్యవేక్షణలో సాధన చేస్తున్నారు. శనివారం స్కూల్ ప్రాంగణంలో క్రీడాకారులు, కోచ్‌ని జిల్లా సంఘం అధ్యక్షుడు డి.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎల్.మురళీకృష్ణ, స్కూల్ ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య అభినందించారు.

❖ అండర్-12 బాలికల విభాగంలో కె.శ్రీసరయు (వీపీఎస్ పబ్లిక్ స్కూల్) ఒక పసిడి, రెండు రజత పతకాలతో వ్యక్తిగత ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ తృతీయ స్థానం, అండర్-14 బాలుర విభాగంలో ఎల్.శ్రీరామ్ (వీపీఎస్ పబ్లిక్ స్కూల్) కాంస్యం, జూనియర్ బాలికల విభాగంలో ఎస్.కీర్తన (ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల)ఒక పసిడి, రెండు రజత పతకాలతో పాటు వ్యక్తిగత ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ ప్రథమ, సీనియర్ బాలికల విభాగంలో ఎస్.ఐశ్వర్య (పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల) మూడు కాంస్య పతకాలతో పాటు వ్యక్తిగత ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ తృతీయ, వి.నీలవేణి (పీబీ సిద్ధార్థ కళాశాల)ఒక రజతం, ఎస్.ప్రజ్ఞ (వీఆర్ సిద్ధార్థ డీమ్డ్ టు బి యూనివర్సిటీ)రజత పతకం కైవసం చేసుకున్నారు.



క్రీడాకారులతో నాగమల్లేశ్వరరావు, బాబూరావు తదితరులు

క్రీడావని

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు

విజయవాడ క్రీడలు: గోవాలో ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ పోటీల్లో జిల్లాకు చెందిన ఇరువురు లిఫ్టర్లు పతకాలు కైవసం చేసుకున్నారని ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి వి.మల్లేశ్వరరావు తెలిపారు. సీనియర్ మహిళల 84+ కేటగిరీలో డి.అనూష 157 కేజీల బరువెత్తి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు 'స్ట్రాంగ్ ఉమెన్' టైటిల్ సొంతం చేసుకుందని పేర్కొన్నారు. జూనియర్ బాలికల 63 కేజీల కేటగిరీలో ఎం.తిరుపతమ్మ 90 కేజీల బరువెత్తి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. పతకాలు సాధించిన లిఫ్టర్లను జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కోశాధికారి వెంకట్రావు అభినందించారు.



అనూష (పసిడి)



తిరుపతమ్మ (కాంస్యం)

21 నుంచి డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ క్రీడా జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ క్రీడా జట్ల ఎంపికలు ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహిస్తామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. ఈ నెల 21వ తేదీన ఏలూరులోని ఆశ్రం వైద్య కళాశాలలో పురుషుల బాస్కెట్‌బాల్, విశాఖపట్నంలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో మహిళల త్రైక్వాండో, 22వ తేదీన రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో పురుషుల బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు నిర్వహిస్తామన్నారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియో, యునాని, ఫిజియోథెరపీ, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు ఎంపిక పోటీలకు అర్హులని చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు సంబంధిత ప్రాంతాల్లో ఆయా తేదీల్లో ఉదయం 10 గంటలకు సంబంధిత కళాశాల పీడీకి రిపోర్టు చేయాలని ఆయన సూచించారు.

21 నుంచి బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 21, 22వ తేదీల్లో కృష్ణా విశ్వవిద్యాలయం (కేఆర్‌యూ) అంతర్ కళాశాలల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని ప్రిన్సిపల్ ఎం.రమేష్ తెలిపారు. కృష్ణా వర్సిటీ అనుబంధ కళాశాలలో విద్యనభ్యసిస్తూ 17 నుంచి 25 సంవత్సరాల్లోపు విద్యార్థులు టోర్నీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పోటీలో పాల్గొనే కళాశాలల విద్యార్థులు మూడు సెట్ల అర్హత పత్రాలతో పాటు గుర్తింపు కార్డులతో 21వ తేదీ ఉదయం 8 గంటల్లోపు కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతికి రిపోర్టు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 99639 92102 నంబరులో సంప్రదించాలని చెప్పారు.

21 నుంచి 'ఐస్టా' జాతీయ స్థాయి ర్యాంకింగ్ టెన్నిస్ పోటీ...

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఐజీఎంసీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్, లయోలా కళాశాలలోని విజయమాధవి అకాడమీ, విజయవాడ క్లబ్‌లోని టెన్నిస్ కోర్టుల్లో ఈ నెల 21 నుంచి అయిదు రోజుల పాటు 'శ్రీ బెజవాడ శ్రీకృష్ణారెడ్డి ఐస్టా జాతీయ స్థాయి ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నీ' నిర్వహిస్తామని కార్యనిర్వాహక కార్యదర్శి క్రోతి రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ టోర్నీకి 'శ్రీబెజవాడ శ్రీకృష్ణారెడ్డి' ప్రధాన స్పాన్సర్ కాగా.. 'అర్చన హాస్పటల్స్' సహ ప్రాయోజకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. టోర్నీ మొత్తం రూ.4 లక్షల నగదు పారితోషికాలు అందిస్తామన్నారు. ఒక్కో క్రీడాకారుడికి రోజుకు రూ.500 చొప్పున దినసరి భత్యం అందిస్తామన్నారు. శని, ఆదివారాల్లో క్వాలిఫైయింగ్ రౌండ్స్, 21వ తేదీన మెయిన్ డ్రా పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. 35+, 45+, 55+, 65+ 70+ పురుషుల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. టోర్నీకి శ్రీకుమార్ చీఫ్ రిఫరీగా, డైరెక్టర్‌గా ఎం.మల్లికార్జునరావు వ్యవహరిస్తారని ఆయన చెప్పారు.

ఆలపాటిని గెలిపిద్దాం

పటమట, న్యూస్‌టుడే: కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెదేపా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర పిలుపునిచ్చారు. శనివారం ఆటోనగర్‌లోని తెదేపా జిల్లా కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. అధినేత చంద్రబాబు మాటనే వేదవాక్కుగా భావించి ఆలపాటి తన సీటును త్యాగం చేశారని తెలిపారు. తెదేపా శ్రేణులు బాధ్యత తీసుకుని ఆలపాటి గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

తిరువూరు నుంచి విజయవాడకు కొత్త బస్సు సర్వీసు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు ఆర్టీసీ డిపో నుంచి విజయవాడకు కొత్తగా సూపర్ లగ్జరీ అద్దె బస్సును ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ బస్సు ప్రతిరోజు తిరువూరు డిపో నుంచి ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 12.45కి, సాయంత్రం 6.30 గంటలకు, విజయవాడ డిపో నుంచి ఉదయం 9.45కి మధ్యాహ్నం 3.45కి, రాత్రి 9 గంటలకు బయల్దేరుతుందని డిపో మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు.

17 మందికి ఉద్యోగాలు

గుణదల (పటమట), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం జాబ్ డ్రైవ్ నిర్వహిస్తోందని, మొత్తం 40 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరవ్వగా.. వారిలో 17 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి.ఆర్.డి.ఎ. సీడాప్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జాబ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన వద్దని, నిబద్ధతతో ఉద్యోగం చేస్తే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తెలిపారు. డ్రైవ్‌లో డైకిన్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి.



ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులు

విజయవాడ పశ్చిమ

21 నుంచి ఎన్టీఆర్ వర్సిటీ క్రీడా జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు: డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ క్రీడా జట్ల ఎంపికలు ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహిస్తామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. ఈ నెల 21వ తేదీన ఏలూరులోని ఆశ్రం వైద్య కళాశాలలో పురుషుల బాస్కెట్‌బాల్, విశాఖపట్నంలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో మహిళల తైక్వాండో, 22వ తేదీన రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో పురుషుల బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు నిర్వహిస్తామన్నారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియో, యునాని, ఫిజియోథెరపీ, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు అర్హులని చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆయా తేదీల్లో ఉదయం 10 గంటలకు సంబంధిత కళాశాల పీడీకి రిపోర్టు చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ పశ్చిమ: 80085 74638

? బైపాస్ రహదారి, ఆర్టీసీవర్క్ షాపు రోడ్డులో వాహనాలు భారీ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. - **సత్యనారాయణ, భవానీపురం**

✔ సిబ్బందిని పంపి వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. - **సురేష్, సీఐ, వన్‌ట్రాఫిక్**

? కబేళా ప్రాంతంలో రహదారి గుంతలుగా మారింది. మరమ్మతులు చేపట్టాలి. - **నగేష్, కబేళా**

✔ పరిశీలించి రహదారిని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతా. - **ప్రసాద్, ఈఈ, నగరపాలక సంస్థ**

- న్యూస్‌టుడే, భవానీపురం

తిరువూరు- విజయవాడ కొత్త బస్సు సర్వీసు

తిరువూరు: తిరువూరు ఆర్టీసీ డిపో నుంచి విజయవాడకు కొత్తగా సూపర్ లగ్జరీ అద్దె బస్సును ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. రోజూ తిరువూరు డిపో నుంచి ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 12.45కి, సాయంత్రం 6.30 గంటలకు, విజయవాడ డిపో నుంచి ఉదయం 9.45కి మధ్యాహ్నం 3.45కి, రాత్రి 9 గంటలకు బయల్దేరుతుందని డీఎం ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు.

21 నుంచి బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు: స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 21, 22వ తేదీల్లో కృష్ణా విశ్వవిద్యాలయం (కేఆర్‌యూ) అంతర్ కళాశాలల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని ప్రిన్సిపల్ ఎం.రమేష్ తెలిపారు. కృష్ణా వర్సిటీ అనుబంధ కళాశాలలో విద్యనభ్యసిస్తూ 17 నుంచి 25 సంవత్సరాల్లోపు విద్యార్థులు టోర్నీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పోటీలో పాల్గొనే కళాశాలల విద్యార్థులు మూడు సెట్ల అర్హత పత్రాలతో పాటు గుర్తింపు కార్డులతో 21వ తేదీ ఉదయం 8 గంటల్లోపు కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతికి రిపోర్టు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 99639 92102 నంబరులో సంప్రదించాలని చెప్పారు.

మంచి ఆవిష్కరణలతోనే సమాజానికి ప్రయోజనం

చిట్టినగర్, న్యూస్‌టుడే : సమాజానికి మేలు చేసే నూతన ఆవిష్కరణలు తీసుకు వచ్చినప్పుడే వాటికి సార్థకత ఉంటుందని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు చలవాది మల్లికార్జునరావు అన్నారు. కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఐఎస్‌ఈటీ సొల్యూషన్ సంస్థ సౌజన్యంతో 5 రోజుల పాటు నిర్వహించిన కార్యశాల శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ రంగాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని చెప్పారు. కార్యశాలలో రైతులకు ఉపయోగపడే పలు నమూనాలు రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అమరసుధీర్, ఉపాధ్యక్షుడు సురేంద్రకుమార్, కోశాధికారి రాఘవయ్య, ప్రిన్సిపల్ పతంజలిశాస్త్రి, ఈసీఈ విభాగాధిపతి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు

గోడు ఆలకించండి.. సామాజిక భవనాలు అప్పగించండి

పశ్చిమ నియోజకవర్గ ప్రజల విజ్ఞప్తి

వీధుల్లోనే శుభకార్యాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే

పశ్చిమ నియోజకవర్గంలోని పలు సామాజిక భవనాలను గత ప్రభుత్వం సచివాలయాలుగా కేటాయించింది. పేద, సామాన్య వర్గాల ప్రజలకు మోయలేని భారాన్ని మిగిల్చింది. ప్రతి డివిజన్‌లో సామాజిక భవనాలు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు నిలదీస్తే అదిగో ఇదిగో అంటూ పదేళ్లు కాలయాపన చేసి వాటి ఏర్పాటును గత ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఉన్న సామాజిక భవనాలను సచివాలయాలుగా మార్చడంతో రోడ్లపైనే శుభకార్యాలు చేసుకునే దుస్థితి వచ్చింది. ప్రధానంగా కేఎల్‌రావు నగర్, టైలర్‌పేట, టేనర్‌పేట, కబేళా, భవానీపురం, తదితర ప్రాంతాల్లో సామాజిక భవనాలను సచివాలయాలుగా మార్చారు. ప్రైజర్‌పేట, భీమనవారిపేట, ఆంజనేయవాగు, విద్యాధరపురం, తదితర ప్రాంతాల్లో సామాజిక భవనాలు లేవు. కూటమి ప్రభుత్వం పేద, సామాన్య వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం సామాజిక భవనాలు ఏర్పాటు చేసే విధంగా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


కేఎల్‌రావు నగర్‌లో సచివాలయంగా మారిన సామాజిక భవనం


ఉప్పలపాటి రామచంద్రరాజు వీధిలో

వర్షాకాలంలో తీవ్ర అసౌకర్యం



టైలర్‌పేట, టేనర్‌పేట ప్రాంతాల్లో ఉన్న సామాజిక భవనాలు మాకు ఎంతగానో ఉపయోగపడేవి. అతి తక్కువ ఖర్చుతో శుభకార్యాలు చక్కగా చేసుకునే వాళ్లం. వాటిని వైకాపా ప్రభుత్వం సచివాలయాలుగా మార్చింది. వాటి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. శుభకార్యాలతో పాటు సామాజిక సమావేశాలు, ఇతర కార్యక్రమాలు చేసుకునేందుకు చాలా ఇబ్బంది పడే పరిస్థితి. రోడ్డు మీద, వీధుల్లో చేసుకుందామంటే జనం రాకపోకలకు ఇబ్బంది. వర్షాకాలం రోడ్లు లోతట్టుగా ఉండటంతో నీరు నిలిచి తీవ్ర అసౌకర్యంగా ఉంటోంది. పోనీ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో చేసుకుందామంటే స్థాయికి మించి రూ. వేలు వెచ్చించలేని పరిస్థితి. సామాజిక భవనాల సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందనే ఆశతో ఉన్నాం. **- పోతిన వరలక్ష్మి, కుండల మార్కెట్ ప్రాంతం**

చాలా ఇబ్బంది పడుతున్నాం



చిన్న, చిన్న శుభకార్యాలు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడే కేఎల్‌రావు నగర్, టేనర్‌పేటలోని సామాజిక భవనాలు మాకు అందుబాటులో లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. గతంలో ఓణీల వేడుక, పుట్టిన రోజు ఇతర శుభకార్యాలతోపాటు ఎవరైనా చనిపోతే దశదిన కర్మ, ఇతర కార్యక్రమాలు వాటిలోనే ఏర్పాటు చేసుకునేవాళ్లం. ఇప్పుడు వాటిని సచివాలయాలకు కేటాయించారు. వాటి స్థానంలో మాకు సామాజిక భవనాలను నిర్మిస్తామని చెప్పి అయిదేళ్లు గడిచింది. వైకాపా ప్రభుత్వం చేతులెత్తేసింది. కూటమి ప్రభుత్వం మాగోడు ఆలకించి సామాజిక భవనాలు సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా తిరిగి కేటాయించాలి. **- షేక్ మల్లికాబేగం, కేఎల్‌రావు నగర్**

‘నగరాలు’కు ప్రాధాన్యం హర్షణీయం

చిట్టినగర్, న్యూస్‌టుడే : నామినేటెడ్ పదవుల్లో నగరాలు సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ నగరాలు సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.వి.రావు, ఎన్.సూర్యారావు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దసరా ఉత్సవ కమిటీలో నగరాలు సామాజిక వర్గానికి చెందిన ఆరుగురికి అవకాశం కల్పించడం హర్షణీయమన్నారు. సిండికేటు బ్యాంకు కాలనీలోని సంఘ కార్యాలయంలో దుర్గగుడి దసరా ఉత్సవ కమిటీ సభ్యులు బెవర సూర్యనారాయణ, రాంపిళ్ల శ్రీనివాసరావులు దసరాలో చేసిన సేవలను అభినందిస్తూ సత్కార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులు ఇచ్చి తగు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లను కోరారు. ప్రధాన కార్యదర్శి బాయన శేఖర్‌బాబు, ఉపాధ్యక్షుడు శీరం వెంకట్రావు, కార్యదర్శి మజ్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


దసరా కమిటీ సభ్యులు సూర్యనారాయణ, రాంపిళ్లను సత్కరించిన సంఘ నాయకులు రావు, సూర్యారావు, తదితరులు

వీధి వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

విద్యాధరపురం, న్యూస్‌టుడే : బుడమేరు వరద కారణంగా నష్టపోయిన వీధి వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు అన్నారు. పాత బస్తీ లెనిన్ భవన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వీధి విక్రయ మహిళలకు కార్మిక ఫెడరేషన్ తరపున చీరలు పంపిణీ చేశారు. విశాఖపట్నంలో తుపాను కారణంగా నష్టపోయిన వీధి విక్రయదారులకు రూ.10 వేల చొప్పున ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతంలోనే సాయాన్ని అందజేశారన్నారు. అదేవిధంగా బుడమేరు వరద బాధితులను సైతం ఆదుకోవాలని కోరారు. ఏఐటీయూసీ నాయకులు సాంబశివరావు, హాకర్స్ యూనియన్ నాయకులు రమణారావు, నీలం నాయుడు, వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ నాయకులు వెంకటేశ్వరరావు, కృష్ణ, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి దుర్గాంబ పాల్గొన్నారు.


మహిళలకు చీరలు అందజేస్తున్న కోటేశ్వరరావు, రమణారావు, సాంబశివరావు, వెంకటేశ్వరరావు

సౌత్‌జోన్ అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్‌గా తమిళనాడు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 35వ సౌత్‌జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారంతో ముగిశాయి. 347 పాయింట్లు సాధించి తమిళనాడు రాష్ట్రం ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. పురుషుల, మహిళల ఛాంపియన్‌షిప్‌లను సైతం తమిళనాడే దక్కించుకుంది. ఈ పోటీల్లో అగ్రస్థానంలో తమిళనాడు నిలవగా. . తరవాత స్థానాల్లో కర్ణాటక, తెలంగాణ, ఏపీలు నిలిచాయి.

☛ అండర్-14 బాలుర విభాగంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలవగా..ఏపీ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. అండర్-16 బాలుర విభాగంలో తెలంగాణ, కర్ణాటక, అండర్-18 బాలుర విభాగంలో కర్ణాటక, తమిళనాడు, అండర్-20 బాలుర విభాగంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు నిలిచాయి.

☛ అండర్-14, అండర్ -16, అండర్ -18, అండర్ -20 బాలికల విభాగంలో తమిళనాడు, కర్ణాటకలే తొలి రెండు స్థానాలలో నిలిచాయి.

☛ వ్యక్తిగత విభాగంలో అండర్-14 బాలుర విభాగంలో తెలంగాణ క్రీడాకారుడు రాథోడ్ కార్తీక్, అండర్-16 బాలుర విభాగంలో కర్ణాటక క్రీడాకారుడు ఆయుష్, అండర్-18 బాలుర విభాగంలో కర్ణాటక క్రీడాకారుడు దయానంద్, అండర్ -20 బాలుర విభాగంలో ఏపీ క్రీడాకారుడు షేక్ రోషన్ పతకాలు దక్కించుకున్నారు.

☛ అండర్-14 బాలికల విభాగంలో తమిళనాడు క్రీడాకారిణి ఆర్తి, అండర్-16 బాలికల విభాగంలో ఏపీ క్రీడాకారిణి డింపుల్ మహాశ్రీ, అండర్ -18 బాలిక విభాగంలో కర్ణాటక క్రీడాకారిణి శృతి శెట్టి, అండర్-20 బాలికల విభాగంలో తమిళ క్రీడాకారిణి శ్రీ వర్ధిణికి పతకాలు వరించాయి. విజేతలకు భారత క్రీడా సమాఖ్య ఈసీ సభ్యురాలు హైమావతి, సంయుక్త కార్యదర్శి రాఘవేంద్ర, ఏపీ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కిరణ్ బహుమతులు ప్రదానం చేశారు.



ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందుకున్న తమిళనాడు పురుషుల జట్టు, నిర్వాహకులు

అలరించిన నృత్య రూపకం


కళాకారుల ప్రదర్శన

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : ధర్మపథం కార్యక్రమంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై రాజగోపురం ప్రాంగణంలోని కళావేదికపై సత్యనారాయణపురానికి చెందిన డి. హేమసుందరరావు శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యరూపకం భక్తులను ఆకట్టుకుంది. దుర్గమ్మ దర్శనం చేసుకున్న భక్తులను నృత్య రూపకం ఆకట్టుకుంది. కళాకారులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలు అందజేశారు.

అందని ద్రాక్షగా ప్రాథమిక వైద్యం

అటకెక్కిన ఆరోగ్య కేంద్ర నిర్మాణం

భవానీపురం, న్యూస్‌టుడే

భవానీపురం ఊర్మిళానగర్ ప్రాంతంలో ఆరోగ్య కేంద్ర నిర్మాణం అటకెక్కింది. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసినా ఇప్పటికీ శిలాఫలకానికే పరిమితమైంది. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అప్పటి మేయర్ రత్నబిందు శంకుస్థాపన చేశారు. రూ.27 లక్షలతో నిర్మాణం చేపడతామని అధికారులు ప్రకటించారు. దాదాపు 14 సంవత్సరాలు పూర్తయినా భవన నిర్మాణం ముందుకు సాగలేదు. పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువ మంది ఈ కాలనీలో నివాసం ఉంటారు. ఇక్కడి ప్రజలకు ఏదైనా అనారోగ్యం వస్తే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉంటోంది. అదే ఆరోగ్య కేంద్ర నిర్మాణం చేపడితే స్థానిక ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించేందుకు గత ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు జరిగాయి. దీంతో నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి చుట్టూ ప్రహరీ నిర్మించడంతో రక్షించినట్లయింది. ఊర్మిళానగర్‌తో పాటు చుట్టుపక్కల కాలనీల్లో ఐదు వేలకు పైగా గృహాలున్నాయి. వేలాది మంది నివాసం ఉండే ఈ ప్రాంతంలో ఆరోగ్య కేంద్రం ఎంతో అవసరమనే చెప్పాలి. అధికారులు స్పందించి ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం

టీకాలు వేయించాలన్నా ఇబ్బందే - కవిత, ఊర్మిళానగర్

మా ప్రాంతంలో ప్రైవేటు వైద్యశాలలు తప్ప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లేదు. చిన్నారులకు ఏదైనా అనారోగ్యం వచ్చినా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. రూ.వేలల్లో ఫీజులవుతున్నాయి. చిన్నారులకు టీకాలు వేయించాలన్నా ఇబ్బందిగా ఉంటోంది. అదే ఆసుపత్రి నిర్మాణం చేపడితే సౌకర్యంగా ఉంటుంది. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే కొన్ని కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోంది.

వృద్ధులకు అసౌకర్యంగా ఉంది - రమణమ్మ

ఊర్మిళానగర్, చుట్టు పక్కల కాలనీల్లో ఎంతో మంది వృద్ధులు ఉన్నారు. వారికి ఏదైనా అనారోగ్యం వస్తే జీజీహెచ్‌కు వెళ్లాల్సిందే. అదే పట్టణ ఆరోగ్య కేంద్రం ఉంటే సుస్తీ చేసినప్పుడు వెళ్లి చూపించుకోవచ్చు. ప్రతి నెలా అవసరమైన మందులను ఉచితంగా పొందవచ్చు. బయట చూపించుకోవాలంటే మందులకే ఎక్కువ డబ్బులు అవుతున్నాయి. ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టాలి.

శాశ్వత ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

విద్యాధరపురం, న్యూస్‌టుడే : దశాబ్దాలుగా నివాసముంటున్న పాత రాజరాజేశ్వరి పేట వాసులకు శాశ్వత ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని విజయవాడ వైకాపా పశ్చిమ ఇన్‌ఛార్జి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మహంకాళమ్మ రోడ్డులో స్థానికులతో కలిసి వైకాపా నాయకులు రైల్వే శాఖ ఇళ్లు ఖాళీచేయమని ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎంపీ కేశినేని చిన్నీ పేదవర్గాలకు సహకరించాలని కోరారు. వైకాపా నాయకులు యలకల చలపతిరావు, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, బత్తుల పాండు, గొలగాని శ్రీనివాసరావు, అండలూరి లత పాల్గొన్నారు.

వైభవంగా శత చండీ యాగం

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ): పాలిక్లినిక్‌రోడ్డులోని నలంద విద్యానికేతన్ మైదానంలో శ్రీవిద్యా దత్తసాయిపీఠం ఆధ్వర్యంలో శత చండీయాగాన్ని శనివారం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, దీక్షా ధారణ, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, వాస్తు క్షేత్రపాలక, నవగ్రహ, నవచండీ కలశస్థాపన, ప్రధానహోమగుండ అగ్నిస్థాపన తదితర పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి, అమ్మవార్ల ప్రతిమలను ఏర్పాటు చేశారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్టినగర్, న్యూస్‌టుడే : ఇటీవల గుండెనొప్పితో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి ఆర్థిక సాయం అందించినట్లు ఆయన కార్యాలయ ఇన్‌ఛార్జి శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 47వ డివిజన్ కేఎల్‌రావు నగర్‌కు చెందిన తాడేపల్లి నారాయణ(42) ఆటో డ్రైవర్. ఆయన మృతి చెందడంతో రూ.10 వేల ఆర్థిక సాయం అందించామన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

పాస్టర్లకు చెక్కుల పంపిణీ

భవానీపురం, న్యూస్‌టుడే : వరదలో నష్టపోయిన పాస్టర్లకు తెదేపా క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో చెక్కులను శనివారం అందజేశారు. భవానీపురంలోని గుడ్ హోం చర్చిలో పాస్టర్లకు చెక్కులను ఇచ్చారు. ఒక్కో చర్చి ఫాదర్‌కు రూ.5వేల చొప్పున పది మందికి రూ.50వేలు అందజేశారు. క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, నాయకులు సుహాసిని, ఛార్లెస్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పరిహారం ఇప్పించండి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో వరద బాధితులు అనేక మందికి ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని, పరిహారం ఇప్పించాలని పలువురు వైకాపా నాయకులు శనివారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు విజ్ఞప్తి చేశారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, మాజీ ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, వైకాపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తదితరులు గవర్నర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. బాధితులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. అనంతరం రాజ్‌భవన్ బయట వెల్లంపల్లి మీడియాతో మాట్లాడారు. రూ.500 కోట్లు విరాళాలు వచ్చినా సాయం అందించలేదని విమర్శించారు. వరదలపై సమాచారమే ఇవ్వలేదని.. వరదలు తగ్గాక కూడా న్యాయం జరగలేదన్నారు. అవినాష్ మాట్లాడుతూ.. నేటికీ సాయం అందక బాధితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మైన్, వైన్ టెండర్లపై ఉన్న దృష్టి వరద బాధితులపై లేదన్నారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ.. వరద నష్టం నమోదు అంతా తప్పుల తడకగా జరిగిందని విమర్శించారు. సాయం అందని వారి వివరాలను గవర్నర్‌కు తెలియజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గ, వైకాపా నాయకుడు పూనూరు గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం ఇస్తున్న భాగ్యలక్ష్మి, రుహుల్లా, అవినాష్ తదితరులు

కనీస వేతన అమలుకు వినతి

చిట్టినగర్, న్యూస్‌టుడే : మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 24న నగర మహాసభల నేపథ్యంలో వించిపేట, నైజాంగేటు సెంటర్‌లోని శానిటరీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పలు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే మహాసభకు కార్మికులు తరలిరావాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు రాజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.


పారిశుద్ధ్య కార్మికులతో సమావేశమైన ఏఐటీయూసీ నాయకులు

ప్రమాదవశాత్తు పడిపోయి తాపీ కూలీ మృతి

చిట్టినగర్, న్యూస్‌టుడే : కొత్తగా నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకు పైనుంచి పడిపోయి తాపీ కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా మచిలీపట్నం, గూడూరు గ్రామానికి చెందిన నందం శ్రీనివాసరావు(49) లక్ష్మీ ప్రసన్న దంపతులు పనుల నిమిత్తం 6 నెలల కిందట విజయవాడ వచ్చారు. వైఎస్ఆర్ కాలనీ సమీపంలోని వైవీరావ్ ఎస్టేట్ వద్ద కొత్తగా వాటర్ ట్యాంకు నిర్మిస్తున్నారు. శ్రీనివాసరావు అక్కడ పని చేస్తున్నాడు. ఈ నెల 18వ తేదీన పనికి వెళ్లారు. సాయంత్రం టీ తాగటానికి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోయారు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు శవపంచనామా నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తమ్ముడు నందం వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


21 నుంచి ‘ఐస్టా’ జాతీయ స్థాయి ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నీ


విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఐజీఎంసీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్, లయోలా కళాశాలలోని విజయమాధవి అకాడమీ, విజయవాడ క్లబ్‌లోని టెన్నిస్ కోర్టుల్లో ఈ నెల 21 నుంచి అయిదు రోజుల పాటు ‘శ్రీ బెజవాడ శ్రీకృష్ణారెడ్డి ఐస్టా జాతీయ స్థాయి ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నీ’ నిర్వహిస్తామని కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతి రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ టోర్నీకి ‘శ్రీబెజవాడ శ్రీకృష్ణారెడ్డి’ ప్రధాన స్పాన్సర్ కాగా.. ‘అర్చన హాస్పటల్స్’ సహ ప్రాయోజకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. టోర్నీ మొత్తం రూ.4 లక్షల నగదు పారితోషికాలు అందిస్తామన్నారు. ఒక్కో క్రీడాకారుడికి రోజుకు రూ.500 చొప్పున దినసరి భత్యం అందిస్తామన్నారు. శని, ఆదివారాల్లో క్వాలిఫైయింగ్ రౌండ్స్, 21వ తేదీన మెయిన్ డ్రా పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. 35+, 45+, 55+, 65+ 70+ పురుషుల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. టోర్నీకి శ్రీకుమార్ చీఫ్ రిఫరీగా, డైరెక్టర్‌గా ఎం.మల్లికార్జునరావు వ్యవహరిస్తారని ఆయన చెప్పారు.


క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడుతున్న 55+ క్రీడాకారుడు

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు


విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గోవాలో ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ పోటీల్లో జిల్లాకు చెందిన ఇరువురు లిఫ్టర్లు పతకాలు కైవసం చేసుకున్నారని ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి వి.మల్లేశ్వరరావు తెలిపారు. సీనియర్ మహిళల 84+ కేటగిరీలో డి.అనూష 157 కేజీల బరువెత్తి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు ‘స్ట్రాంగ్ ఉమెన్’ టైటిల్ సొంతం చేసుకుందని పేర్కొన్నారు. జూనియర్ బాలికల 63 కేజీల కేటగిరీలో ఎం.తిరుపతమ్మ 90 కేజీల బరువెత్తి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. పతకాలు సాధించిన లిఫ్టర్లను జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, కోశాధికారి బి.వెంకట్రావు అభినందించారు.


అనూష (పసిడి)


తిరుపతమ్మ (కాంస్యం)

ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధే లక్ష్యం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధే లక్ష్యమని సిడ్బీ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం జనరల్ మేనేజర్ వి.చంద్రమౌళి అన్నారు. విజయవాడ ఎంజీ రోడ్డులోని ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ కార్యాలయంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక రంగాన్ని ఎంతో ప్రోత్సహిస్తున్నాయని, నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారికి ఇచ్చే అనుమతులు, రాయితీలు తదితర అంశాల గురించి వివరించారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ... దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో, ఉపాధి కల్పనలో ఎంఎస్ఎంఈ రంగం ఎంతో కీలకమని అన్నారు. ఈ రంగంలో రాణించాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచనలు ఇస్తూ తమ వంతు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విశ్వకర్మ గోల్డ్‌స్మిత్ డైరెక్టర్ డి.శ్రీనివాసరావు, విశ్వరూప్‌గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం బడుగు సాంబయ్య, ఎంఎస్ఎంఈ డీఈఓ డీవీఎస్ఆర్ మూర్తి, సిడ్బీ అధికారులు టి.విద్యాసాగర్, పి.రాజేంద్రప్రసాద్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రమౌళి, పక్కన పొట్లూరి భాస్కరరావు తదితరులు

విజయవాడ మధ్య

ప్రతిభా పాటవ పోటీల్లో సత్తా


వ్యాసరచన పోటీలో విద్యార్థులు


విజేతలతో ఉపాధ్యాయులు

మాచవరం, న్యూస్‌టుడే : 'ఈనాడు' ఆధ్వర్యంలో మాచవరండౌన్‌లోని విజేత (నవోదయ)హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభ నష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వి.సాయి కృష్ణ మనోజ్ వివాస్ ప్రథమ, ఎ.తేజశ్రీ వర్షిణి ద్వితీయ, పి.గీతిక రమ్య తృతీయ బహుమతులు గెలుపొందారు. విజేతలకు స్కూల్ ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

ఖాళీ స్థలాల్లో చెత్త తొలగింపు

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : నందమూరి నగర్‌లోని ఖాళీ స్థలాల్లో పేరుకున్న చెత్తను నగరపాలక సంస్థ అధికారులు తొలగించడం ప్రారంభించారు. 'వ్యర్థాలు.. తటాకాలు..!' శీర్షికతో ఈ నెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. శనివారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ జైపాల్, శానిటరీ మేస్త్రి శ్రీనివాస్ ఇతర సిబ్బంది ఇక్కడికి విచ్చేశారు. ఖాళీస్థలాల్లో పేరుకున్న చెత్తను జేసీబీల ద్వారా తొలగింపజేశారు. దోమల మందు చల్లి.. నివారణ చర్యలు చేపట్టారు. తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ఎరుబోతు రామారావు తదితరులు పాల్గొన్నారు.


వ్యర్థాలు తొలగిస్తున్న జేసీబీ

ఆహ్లాదకర వాతావరణంలో డ్రోన్ల ప్రదర్శన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కృష్ణానది తీరంలో డ్రోన్ల షో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంలో పని చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ నెల 22న భవానీపురం ప్రాంతంలో నిర్వహిస్తున్న డ్రోన్ల షో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పున్నమి ఘాట్, బొబ్బూరి గ్రౌండ్స్ ప్రాంతంలో ప్రదర్శన నిర్వహిస్తున్నందున పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఘాట్ల వద్ద గతంలో ఏర్పాటు చేసిన రైలింగ్ ధ్వంసమైనందున సరి చేయాలని సూచించారు. మొక్కలు ఏర్పాటు చేసి ఆహ్లాదంగా ఆ ప్రాంతాన్ని మార్చాలని తెలిపారు. అధికారులు జీవీజీఎస్‌వీ ప్రసాద్, శ్రీనాథ్‌రెడ్డి, సురేష్‌బాబు, బేగ్, పి.సత్యనారాయణ, లత, ఎస్‌వీఎస్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వామిజీల స్థలాలు స్వాధీనం చేసుకోండి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వం ఆధ్యాత్మిక కేంద్రం పేరుతో జీవో నంబరు 48 ద్వారా 2021లో భీమిలి దగ్గర శారదాపీఠం కోసం కేటాయించిన రూ.250 కోట్ల విలువైన స్థలాన్ని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆ భూమిని ఆధ్యాత్మిక కేంద్రానికి బదులు వాణిజ్య కేంద్రంగా మార్చుకునేందుకు అప్పటి ప్రభుత్వానికి స్వరూపానంద స్వామి లేఖ రాశారని గుర్తు చేశారు. స్వామిజీలు, బాబాలకు ప్రభుత్వ భూములు ఇవ్వడం సరికాదన్నారు. నెల్లూరు జిల్లాలో రామదూత అనే దొంగస్వామి ఆక్రమించి ఆశ్రమం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలంలో కల్కి అనే మరో దొంగ స్వామి కోట్ల విలువ చేసే పేదల భూములను ఆక్రమించారని ఆరోపించారు. భవిష్యత్తులో ఎవరూ భూములు ఆక్రమించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.లక్ష్మీనారాయణ, ఆర్.శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య

17 మందికి జరిమానా

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 5వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ అధికారులు.. 17 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని సంబంధిత కోర్టులో ప్రవేశపెట్టగా.. అయిదుగురికి రూ.15వేలు, 12 మందికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి లెనిన్‌బాబు తీర్పు చెప్పారు.

ఆక్రమణలు × ఆవేదన

- అధికారులను అడ్డుకున్న తుక్కు వ్యాపారులు
- అక్రమార్కులను నిలదీసిన మధురానగర్ వాసులు


వ్యర్థాలతో నిండిపోయిన గట్టు

విజయవాడ, న్యూస్‌టుడే

మధురానగర్‌లో ఏలూరు కాలువ గట్టుపై ఉన్న నివాసాలను 2012లో తొలగించారు. ఇక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడంతో 2017, మేలో అప్పటి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేశారు. రూ.2.5లక్షలు ఖర్చు చేసి డిసెంబరు నాటికి పూర్తి చేశారు. రెండు నెలలు కాక ముందే.. ఆ వాకింగ్ ట్రాక్ తుక్కు వ్యాపారుల హస్తగతమైంది. దీనిపై గత వైకాపా ప్రభుత్వ హయాంలో వందలాది ఫిర్యాదులు వచ్చాయి. పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా అధికారులు కన్నెత్తి చూడలేదు. ఇటీవల అధికారుల అండతో దసరా ఉత్సవాల ముసుగులో అమ్మవారి ఆలయం నిర్మించారు. దీనిపైనా వ్యతిరేకత రావడంతో.. ఉత్సవాల తర్వాత ఆలయాన్ని తొలగిస్తామన్న అధికారులు మిన్నకుండిపోయారు.

ఏలూరు కాలువ గట్టుపై తక్కు వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలు చందంగా మారింది. ఇప్పుడు మరింత విస్తృతం చేస్తున్నారు. ఇదే గట్టుపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఏళ్లుగా ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నా.. పట్టించుకున్నవారే లేకపోయారు. ఆక్రమణలు తొలగిద్దామని వచ్చిన అధికారులను వ్యాపారులు అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. అక్రమార్కులపై ప్రజలు తిరగబడడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

నడక మార్గం కలేనా..?

ఏలూరు కాలువ గట్టుపై వాకింగ్ ట్రాక్ కావాలన్నది ప్రజల చిరకాల వాంఛ. దీనిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. అధికారులు.. టన్నుల కొద్దీ ఉన్న తుక్కును తొలగించాలని వ్యాపారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఆ తరువాత పట్టించుకుంటే ఒట్టు. 100 గజాలతో ప్రారంభమైన ఆక్రమణలు.. ఇపుడు వెయ్యి గజాలకు చేరింది. మరో మూడు ప్రాంతాలకు వ్యాపారం విస్తరించింది. నిలువరించాల్సిన అధికారగణం.. చేష్టలుడిగి చూడడంపై ప్రజలు మండిపడుతున్నారు.

తొలగింపుపై ఉద్రిక్తత


పట్టణ ప్రణాళికాధికారులను అడ్డుకుంటున్న వ్యాపారులు

కాలువగట్టుపై ఉన్న షెడ్డు, ఇనుప తుక్కు ఇతర వ్యర్థాలను తొలగించేందుకు శనివారం అధికారులు ఇక్కడికి వచ్చారు. జేసీబీతో తొలగిస్తుండగా.. వ్యాపారులు అడ్డుకున్నారు. దీనిపై 30 మంది జీవిస్తున్నారంటూ గొడవకు దిగారు. అక్కడే ఉన్న స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. వ్యాపారులను అడ్డుకున్నారు. 30 మందిని మీ ఇంట్లో పెట్టుకుని పోషించుకోమని.. కాలువగట్లు ఆక్రమిస్తుంటే చూస్తే ఎలా ఊరుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన ఉద్రిక్తత ఏర్పడింది. ఇదే సందుగా అక్కడకు వచ్చిన వివిధ శాఖల అధికారులు జారుకున్నారు. గుడి పేరిట షెడ్ వేసిన నిర్వాహకులు సైతం.. ఏలూరు కాలువ గట్టుపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తేనే తాము తొలగిస్తామని అడ్డం తిరిగారు. దసరా ఉత్సవాల సమయంలో పండగ తర్వాత తొలగిస్తారంటూ హామీ ఇచ్చిన తెదేపా నేత సైతం తానేమి చేయలేనంటూ అక్కడకు రాకుండానే ముఖం చాటేశారు. ఉన్నతాధికారులు సైతం ఆక్రమణలపై పట్టించుకోకపోవడంతో.. అంతా కలసి లోపాయికారీగా కబ్జాదారులతో కుమ్మక్కయ్యారా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అందరికీ ఉపయోగపడే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయమంటే.. తక్కు వ్యాపారానికి, ఆక్రమణలకు అండగా నిలుస్తారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాలువగట్లను ప్రక్షాళన చేద్దామని చెబుతుంటే.. అధికారుల తీరు దీనికి భిన్నంగా ఉంది. కబ్జాదారులను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉంది.


కాలువగట్టుపై గుడి పేరుతో ఏర్పాటు చేసిన కట్టడం

ఆదివారం వరకు సమయం ఇచ్చాం

చెత్త తొలగించాలని తుక్కు వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉదయం నీటిపారుదల, పట్టణ ప్రణాళిక సిబ్బంది వచ్చారు. తుక్కు వ్యాపారులు ఆక్రమించుకున్న కాలువగట్టును పరిశీలించారు. ఆదివారం (నేడు) లోగా చెత్తను మొత్తం తీసేయాలని, లేని పక్షంలో ట్రాక్టర్లు పెట్టి చెత్తను స్వాధీనం చేసుకుని తరలిస్తామని చెప్పాం. షెడ్ పేరుతో వేసిన గుడిని సైతం తొలగించాలని చెప్పాం. రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించుకుంటామంటూ నిర్వాహకులు హామీ ఇచ్చారు.

- శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ

పట్టభద్రుల ఓటర్ల నమోదు

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్ పైవంతెన పక్కన శిర్డీ సాయిబాబా మందిరంలోని చేయూత కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు మాజీ కార్పొరేటర్, చేయూత అధ్యక్షురాలు పిల్లి లక్ష్మీతులసి తెలిపారు. వచ్చే ఏడాది ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఉంటుందని, పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. 2021, నవంబరు 1 లోపు డిగ్రీ లేదా డిప్లమో పూర్తి చేసిన అర్హులని తెలిపారు. డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటరు కార్డు నకళ్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో తమ కార్యాలయంలో సంప్రదించి, ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి రోజూ ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సేవలు అందిస్తామని ఆమె వివరించారు.

హోంగార్డు కుటుంబాలకు సాయం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన హోంగార్డుల కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆర్థిక సాయం అందించారు. బడుగు నాగరాజు, మోతుకూరి వీరరాఘవయ్యలు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చొప్పున చెక్కులు అందించారు. హోంగార్డ్స్ ఆర్ఐ కె.సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందిస్తున్న సీపీ రాజశేఖరబాబు

29న ఆయుర్వేద దినోత్సవం

పాయకాపురం (మధురానగర్), న్యూస్‌టుడే : ఆయుర్వేద ప్రదాత ధన్వంతరి జయంతి పురస్కరించుకుని అక్టోబరు 29న ఆయుర్వేద దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పాయకాపురం ఆయుర్వేద పరిశోధనా కేంద్రం సహాయ సంచాలకులు (ఇన్‌ఛార్జి) బి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈనెల 19 నుంచి 29 వరకు ప్రపంచ ఆరోగ్యానికి ఆయుర్వేద ఆవిష్కరణలు పేరుతో పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు, ఔషధ మొక్కల ప్రదర్శన, ఔషధ ద్రవ్యాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సంస్థ సీనియర్ పరిశోధనాధికారి ఎ.జె.వి.సాయిప్రసాద్.. ఆయుర్వేద దినోత్సవ ప్రాముఖ్యత వివరించారు.

నేడూ విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట: సెలవు దినమైనప్పటికీ ఆదివారం జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఎస్ఈ ఎ.మురళీమోహన్ తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఏపీసీపీడీసీఎల్ కస్టమర్ యాప్, గూగుల్‌పే, ఫోన్ పే, అమెజాన్ పే, బిల్ డెస్క్ యాప్‌ల ద్వారా బిల్లులు చెల్లించవచ్చని ఆయన వివరించారు.

సరఫరా నిలిపివేత ప్రాంతాలివే

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల తనిఖీలు, మరమ్మతుల సందర్భంగా గవర్నర్‌పేట, మధురానగర్ విద్యుత్తు సెక్షన్ల పరిధిలోని పలు ప్రాంతాలకు ఆదివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. గవర్నర్‌పేట సెక్షన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు కోకా చలపతిరావు వీధి, రామస్వామి వీధి, గార్లపాటి వారి వీధి, లిక్కి పుల్లయ్యవీధి, అన్నదాన సమాజం రోడ్డు, నంబూరి వారి వీధి, అనపర్తి వారి వీధి, అయ్యన్ననాయుడు వీధిలో సరఫరా ఉండదు. మధురానగర్ సెక్షన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు మధురానగర్ మెయిన్‌రోడ్డు, లెక్చరర్స్‌కాలనీ, ఇందిరాకాలనీ, రైల్వేసొసైటీ కాలనీ, రాగం మస్తాన్‌రావు రోడ్డు జాన్ టీ స్టాల్ నుంచి రామాలయం వరకు, మధురానగర్ రైల్వేస్టేషన్ రోడ్డు, సాయిబాబాకాలనీ 1 నుంచి 5వ రోడ్ల వరకు విద్యుత్తు ఉండదని ఈఈ వివరించారు.

నగరంలో 'ఫిడే' చదరంగ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : సీతారాంపురంలోని ఐకాన్ పబ్లిక్ స్కూల్ వేదికగా వచ్చే నెల 22 నుంచి 27వ తేదీ వరకు అంతర్జాతీయ 'ఫిడే' చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూ.15లక్షల భారీ నగదు బహుమతితో భారతీయ నవీన క్రీడ ఉత్సవ్ (బీఎన్‌కేయూ)తొలి ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ ఫెస్టివల్-2024 నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండిశెట్టి రాజేంద్ర, టోర్నీ కన్వీనర్ ఖాశీం, బీఎన్‌కేయూ ఫౌండేషన్ సభ్యులు విత్తనాల కుమార్, నరేష్, ఉదయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

17 మందికి ఉద్యోగాలు

గుణదల(పటమట): నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం జాబ్ డ్రైవ్ నిర్వహిస్తోందని, మొత్తం 40 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరవ్వగా.. వారిలో 17 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి.ఆర్.డి.ఎ. సీడాప్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జాబ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన వద్దని, నిబద్ధతతో ఉద్యోగం చేస్తే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తెలిపారు. డ్రైవ్‌లో డైకిన్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి.

గుడి నిర్మాణానికి యత్నాలు?

మధురానగర్, న్యూస్‌టుడే : దసరా ఉత్సవాల పేరుతో మధురానగర్‌లో ఏలూరు కాలువ గట్టుపై షెడ్ పేరుతో గుడి కట్టిన ఘటన మరువక ముందే.. అదే తరహాలో మరొకటి నిర్మించేందుకు యత్నాలు జరుగుతున్నాయి. అమ్మవారి విగ్రహం కనిపించిందని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ గుడి కట్టేస్తామని కొందరు ప్రచారం చేస్తున్నారు. దీనిపై ప్రజలు అధికారులకు సమాచారం అందించారు.

వరద బాధితులకు పరిహారం ఇప్పించండి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో వరద బాధితులు అనేక మందికి ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని, పరిహారం ఇప్పించాలని పలువురు వైకాపా నాయకులు శనివారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు విజ్ఞప్తి చేశారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, మాజీ ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, వైకాపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తదితరులు గవర్నర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. బాధితులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. అనంతరం రాజ్‌భవన్ బయట వెల్లంపల్లి మీడియాతో మాట్లాడారు. రూ.500 కోట్లు విరాళాలు వచ్చినా సాయం అందించలేదని విమర్శించారు. వరదలపై సమాచారమే ఇవ్వలేదని.. వరదలు తగ్గాక కూడా న్యాయం జరగలేదన్నారు. అవినాష్ మాట్లాడుతూ.. నేటికీ సాయం అందక బాధితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మైన్స్, వైన్ టెండర్లపై ఉన్న దృష్టి వరద బాధితులపై లేదన్నారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ.. వరద నష్టం నమోదు అంతా తప్పుల తడకగా జరిగిందని విమర్శించారు. సాయం అందని వారి వివరాలను గవర్నర్‌కు తెలియజేశామని చెప్పారు. డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గ, గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం ఇస్తున్న భాగ్యలక్ష్మి, రుహుల్లా, అవినాష్ తదితరులు

'నష్టంపై రీసర్వే చేయాల్సిందే'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బుడమేరు వరదల్లో నష్టపోయిన వారిలో చాలా మందికి పరిహారం అందలేదని, వారందరికీ పరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రరత్న భవన్‌లో నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు విలేకర్లతో మాట్లాడారు. నష్టపోయిన వారికి పరహారం ఇస్తామని సీఎం చంద్రబాబు చెప్పారని, కానీ అందరికీ అందలేదన్నారు. తక్షణం రీసర్వే చేయాలని కోరారు. ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం మాట్లాడుతూ.. రాజరాజేశ్వరీపేటలో నివసిస్తున్న పేదల ఇళ్లు ఖాళీ చేయాలంటూ రైల్వే వాళ్లు దండోరా వేశారని, ఇది సరికాదన్నారు. పునరావాసం కల్పించిన తర్వాతే ఖాళీ చేయించాలని పేర్కొన్నారు. ఏపీసీసీ ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజీ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్, శాంతిభద్రతలు సక్రమంగా లేవని.. పోలీస్ కమిషనర్ దృష్టి పెట్టాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

బ్యారేజీ గేట్ల ఎత్తివేత

కృష్ణలంక, న్యూస్‌టుడే : ఎగువ నుంచి వరద వస్తున్న నేపథ్యంలో నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద 70 గేట్లను ఎత్తి సముద్రంలోకి నీటిని విడుదల చేశారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి 40 గేట్లను రెండు అడుగులు, 30 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.

రూ.2.5 లక్షల నగదు చోరీ

పాయకాపురం (మధురానగర్), న్యూస్‌టుడే : వాంబేకాలనీలో ఓ ఇంట్లో రూ.2.5లక్షలు చోరీకి గురైన ఘటనపై నున్న పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఇంటి యజమానులు తలుపులు దగ్గరకు, వేసి సమీపంలోని పూజా మందిరానికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. బ్యాగులో పెట్టిన రూ.2.5 లక్షలు కనిపించడం లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేశారు. బాధితురాలి పేరు, ఇతర వివరాలు పోలీసులు వెల్లడించలేదు.

విద్యార్థులకు చేయూత

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : అజిత్ సింగ్‌నగర్‌లోని ఎంకే బేగ్ స్కూలు విద్యార్థులకు రాయల్ క్లబ్ అసోసియేషన్ పుస్తకాలు, భోజనం ప్లేట్లు అందించింది. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా 300 మందికి వీటిని అందించారు. కార్యక్రమంలో క్లబ్ అసోసియేషన్ సభ్యులు సుంకర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు, ప్లేట్లు అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కృష్ణ తదితరులు

బాల్‌బ్యాడ్మింటన్‌లో ప్రతిభ


శైలేంద్రకుమార్‌ను అభినందిస్తున్న బాబ్జి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : చుట్టుగుంట మారుతీనగర్‌లోని శ్రీకాకతీయ జూనియర్ కళాశాలకు చెందిన కె.శైలేంద్రకుమార్ జాతీయ స్థాయిలో పసిడి పతకం సాధించాడని ప్రిన్సిపల్ డి.మల్లికార్జున తెలిపారు. ఇటీవల హరియాణా రాష్ట్రం రొహతక్‌లో జాతీయ సబ్ జూనియర్ బాల బాలికల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఇందులో శైలేంద్రకుమార్ బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. జట్టు పసిడి పతకం కైవసం చేసుకోవడానికి దోహదపడ్డాడని పేర్కొన్నారు. శనివారం అతడిని డైరెక్టర్ పి.బాబ్జి, అధ్యాపకులు అభినందించారు.

జూడో పోటీలకు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : దుర్గాపురంలోని ఎన్టీవీఆర్ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న పి.మణికంఠ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయిని ఎం.సూర్యప్రభ తెలిపారు. ఇటీవల నగరంలో నిర్వహించిన జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో మెరుగైన ప్రతిభ చూపాడు. అండర్-17 జట్టులో స్థానం సాధించాడని పేర్కొన్నారు. ఈ నెల 20, 21వ తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనను న్నాడు. క్రీడాకారుడితోపాటు ఎస్‌ఏ పీఈ జలసూత్రం వెంకట్రావులను అభినందించారు.


మణికంఠను అభినందిస్తున్న సూర్యప్రభ, వెంకట్రావు

అలరించిన మధుర గీతాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే : సావిత్రి కళాపీఠం, సుశీల్ మీడియా, పల్లెకొండ ఆర్ట్స్, రాగలహరి, సరస్వతి కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. గాయకులు హరికృష్ణ, శ్రీనివాస్, స్వాతి, విష్ణుప్రియ తదితరులు ఘంటసాల, ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం చిత్రాల్లోని పాటలను శ్రావ్యంగా ఆలపించారు. గాయకురాలు మల్లాది స్వాతిని నిర్వాహకులు సత్కరించారు. పరుచూరి విజయలక్ష్మి ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రసూనరామన్, డేవిడ్‌రాజు, ప్రభల శ్రీనివాస్, వెంకన్న, కొప్పుల అశోక్, సత్యవర్ధన్‌లు హాజరయ్యారు. వడ్డాది కామేశ్వరి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.


స్వాతిని సత్కరిస్తున్న నిర్వాహకులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

? న్యూ రాజరాజేశ్వరిపేటలోని సుబ్బరాజు నగర్ మూడో లైన్‌లో భూగర్భ డ్రైనేజీ పొంగి దుర్వాసన వెదజల్లుతోంది.
- స్థానికురాలు
✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.
- ఇన్‌ఛార్జి ఏఈ, వీఎంసీ – న్యూస్‌టుడే, సీతారాంపురం

యూజీడీలో పూడిక తీత

స్పందనకు వందనం

సీతారాంపురం, న్యూస్‌టుడే : నగరంలోని వేమల శ్యామలాదేవి రోడ్డులో బ్రహ్మానందం హాస్పిటల్ వద్ద భూగర్భ డ్రైనేజీ పొంగుతోంది. మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీనిపై 'మురుగు ముంచెత్తుతోంది..!' శీర్షికతో శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు.. భూగర్భ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను యంత్రం సాయంతో తొలగించారు. స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.



రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

మాచవరం, న్యూస్‌టుడే : క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే నివారణ సులభమని డాక్టర్ కేపీ రంగనాథ్ అన్నారు. స్థానిక ఎస్సార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధునిక జీవనశైలి వల్ల మహిళల్లో రొమ్ము క్యాన్సర్ పెరుగుతున్నట్లు తెలిపారు. 40 ఏళ్లు దాటినవారు ఏడాదిలో రెండు సార్లు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హార్మోన్ల అసమతుల్యత, జన్యుపరమైన కారణాలు, వాతావరణం కారణంగా మహిళలతో పాటు పురుషుల్లోనూ ఈ వ్యాధి వస్తుందన్నారు. ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, డబ్ల్యూసీ కన్వీనర్ కె.అరుణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథకు వైద్య సేవలు



గాయంతో నడి రోడ్డుపై బాధపడుతున్న బధిర అవ్వకు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆసరాగా నిలిచింది. ఏలూరు లాకుల సెంటర్‌లో రోడ్డు పక్కన ఉంటుండగా ఇటీవల ఆమెను ఓ వాహనం ఢీకొట్టింది. కాలికి బలమైన గాయమైంది. వైద్యం చేయించే వారు లేకపోవడంతో స్థానికులు హెల్పింగ్ హ్యాండ్స్‌కు సమాచారం ఇచ్చారు. శనివారం ఆ సంస్థ సభ్యుడు వెంకట్ వచ్చారు. వృద్ధురాలిని ఆటోలో తీసుకెళ్లి, వైద్యం చేయించారు.

– న్యూస్‌టుడే, విజయవాడ (గాంధీనగర్)

EENADU Classifieds

AUTO

AUTO FINANCE

పాత వాహనాలపై ఫైనాన్స్ సౌకర్యం
2015 పైన మోడల్‌గల ట్రాక్టర్లకు అతి తక్కువ వడ్డీ మరియు సులభ పద్ధతి డాక్యుమెంటేషన్‌తో ఫైనాన్స్ సౌకర్యం కలదు. సంప్రదించండి.
సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ విజయవాడ. 8985966475 8500667217 7901677793

పాత వాహనాలపై ఫైనాన్స్ సౌకర్యం
2014 పైన మోడలుకు, అన్ని పాత లారీలు, కార్లు, మిషనరీలు పై అతి తక్కువ వడ్డీ మరియు సులభ పద్ధతి డాక్యుమెంటేషన్‌తో ఫైనాన్స్ సౌకర్యం కలదు. సంప్రదించండి.
సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ విజయవాడ. 9440909723 9440909805 9440909722

BUSINESS SERVICES

స్క్రాప్ విక్రయం
"సెంటిని బయోప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, గండేపల్లి గ్రామం, కంచికచర్ల మండలం, NTR జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521185 వారు క్రింది స్క్రాప్ యొక్క తక్షణ విక్రయం కోసం ఆసక్తి గలవారి నుండి కొటేషన్లను ఆహ్వానిస్తున్నాము.

1. ఫ్లై యాష్ (బొగ్గు ఆధారిత) - 3000 MT
2. HDPE బ్యాగ్‌లు - 100 MT
3. గోనె సంచులు - 50 MT
4. MS స్క్రాప్ - 50 MT
5. SS స్క్రాప్ - 50 MT
6. CC బాక్స్ - 25 MT
7. పగిలిన గాజు - 25 MT
8. ప్లాస్టిక్ డబ్బాలు (25 Ltrs) - 1500 Nos

స్క్రాప్ అమ్మకం నిమిత్తమై వార్షిక రేట్ ప్రకారంగా ఆసక్తి గల పార్టీల నుండి కూడా మేము బిడ్లని ఆహ్వానిస్తున్నాము.
దయచేసి మీ కోట్ / బిడ్‌ని మాకు gmcoml@bio.sentinigroup.com మెయిల్ కు పంపగలరు. ఫోన్ :80966 69203

WANTED DEALERS/AGENTS

AP ప్రభుత్వంచే ఆమోదం పొందిన ఇసుక లారీ / ట్రాక్టర్‌లకు GPS అమ్మేందుకు డీలర్లు కావలెను.
కంపెనీ వారి సంప్రదింపు నంబర్లు: **Volty IoT Solutions** 8367307070 9666841234

BUSINESS OFFER

Godrej Jersy Dairy వారి పాలు, పాలపదార్థములు డిస్ట్రిబ్యూషన్ చేయుటకు మరియు పార్లర్ పెట్టుటకు ఆసక్తి గలవారు సంప్ర. ✆ 98489 91419.

సువర్ణావకాశం 30 సం॥ల పైబడిన మార్కెటింగ్ మేనేజర్స్ (స్త్రీ/పు) కావలెను. పెట్టుబడి లేకుండా మంచి ఆదాయం & స్పెషల్ ఇన్సెంటివ్స్. ఫోన్: 770 260 4647.

FOR SALE

మెస్ అమ్మబడును ★ **విజయవాడ సూర్యారావుపేటలో** మంచి రన్నింగ్‌లో ఉన్న మెస్ ఫర్నిచర్‌తో సహా అమ్మబడును. ✆ 77805 87106.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified CO. Household Goods Shifting Any Time Any Where. ✆ 97043 64389, 92900 87673.

BUILDING CONSTRUCTION

Raghava Constructions. We do Building contracts on Turn Key Basis for VMC/APCRDA Approvals, Vasthu, Plans, Elevations & Structural Designs ✆ 98851 12999

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సంజయ్‌రామ్ కన్‌స్ట్రక్షన్: అతి తక్కువ ఖర్చు పూర్తి క్వాలిటీతో మీఇంటిని, ఇతర ఏ కట్టడాలైనా కన్‌స్ట్రక్షన్స్ చేయబడును. లోన్స్, ప్లాన్లు & ఇంటీరియర్స్ వర్క్స్ కలవు. ✆ 90002 17513.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH 92 92 15 15 15

సూర్య కన్‌స్ట్రక్షన్స్: ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, మెటీరియల్ కాంట్రాక్ట్ మరియు డెవలప్‌మెంట్ చేయుటకు సంప్రదించండి. ✆ 94402 42092.

WATER PROOFING

Sri Kanakadurga Water Proofing. Slabs, Tanks, Bathrooms, All Leakage Works with Chemical Salve. Ph: 9666223481.

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

TUITIONS

IIT Foundation and Regular Maths tution for 8th, 9th &10th (CBSE), Inter (+1, +2). Also B.Tech, B.Sc and GRE (Maths) at Gunadala. KKR. 98858 83128.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi / English & French within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. ✆ 98495 42456.

HOME TUITIONS

C.K.R (ఆన్‌లైన్ & హోమ్) ఆల్ ట్యూషన్స్ Olympaids, ఇంటర్ MPC, BiPC, EAMCET, Neet మెయిన్స్, IIT అడ్వాన్స్, ఆల్ ట్యూటర్ కావలెన్నా సంప్ర॥ ✆ 94924 83175, 89853 57002.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా. ✆ 92900 05677, 74165 35749.

DISTANCE EDUCATION

ఆంధ్రా యూనివర్సిటీ (డిస్టెన్స్ మోడ్) డిగ్రీ, పీజీ ఆల్ గ్రూప్స్ శ్రీసుగుణ అకాడమీ, లబ్బీపేట, VJA ✆ 92904 36591. ప్రాక్టికల్ & ఎగ్జామ్స్ సెంటర్ : శ్రీ సుగుణ డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణాజిల్లా.

FINANCIAL SERVICES

హాస్పిటల్ కన్‌స్ట్రక్షన్స్ కొరకు రూపాయి వడ్డీకి కోటి రూపాయలు లోన్ కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 86394 43266.

100 % సెక్యూరిటీతో ప్రతి నెల ఆదాయము తీసుకునే విధంగా ప్రాపర్టీస్ మీద ఇన్వెస్ట్‌మెంట్ చేయువారు కావలెను. విక్రమ్ ఫైనాన్షియల్స్, హోమ్, మార్ట్‌గేజ్ లోన్స్ చేయబడును. ✆ 93966 37779.

మీ ఇళ్ళు, బిల్డింగ్స్, కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ.1వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో వున్నను విడిపించబడును. ✆83099 11995, 93904 35013.

HOME NEEDS

PEST CONTROL

Priyanka Pest: 25 Yrs. Exp. 5 Yrs. Warranty Smell Less Bayer Chemicals (Pest and Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

Tarun Pest ★25 Yrs. Exp. 5 Yrs. Waranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control) ✆ 94940 02285, 99516 07504.

శివపార్వతి పెస్ట్‌కంట్రోల్ & వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ ★ 30 సం॥ అనుభవజ్ఞులచే చెదల నివారణ, స్లాబ్, బాత్‌రూమ్ లీకేజీలు, టైల్స్ వర్క్స్, పెయింటింగ్ వర్క్స్ చేయబడును. ✆ 96188 79955.

శివ పెస్ట్ కంట్రోల్ కొత్తగా కట్టబోయే ఇంటికి చెదలు రాకుండా, పాత ఇంటికి చెదలు, బొద్దింకలు, నిర్మూలనకు యాంటీ కరోనా శానిటైజర్ స్ప్రే కోసం సంప్ర॥ 77024 87195, 93955 32359.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్ విజయవాడ. వృద్ధులకు, పేషెంట్లకు (మంచాన ఉన్నవారికి) అన్నిరకముల సేవలు 24గం॥లు చేయడానికి కేర్‌టేకర్స్‌ను, నర్సులను మీ ఇంటి వద్దకు పంపబడును. అమౌంట్: 18,000 to 19,000/- ✆ 99856 48484, 99856 49494

నెస్ట్ కేర్ హోమ్ వృద్ధాశ్రమము కానూరు, విజయవాడ. సంప్రదించండి 98483 40496, 73866 20496.

పున్నయ్య గారి ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులను, బెడ్ పేషెంట్ లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణంతో కూడిన వృద్ధాశ్రమం. ✆ 94941 79779/ 63027 93978.

వృద్ధాశ్రమం
శ్రీ వేంకటాద్రి వయోవృద్ధుల ఆశ్రమం, వెలగలేరు గ్రామం జి.కొండూరు మండలంలో చేరదలచినవారు సంప్రదించండి. ✆9848691799

అన్నపూర్ణ హోమ్‌కేర్ & ఓల్డ్ ఏజ్ హోమ్స్ 24/7 మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్లను, ఇంటి/ వంట పని వాళ్ళను పంపగలము. విశాలమైన వాతావరణంలో వృద్ధాశ్రమ కూడా కలదు. ✆ 99481 64393.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

CHANGE OF NAME
I, VENKATA NAGA RATNAM YEGATELE (old name), w/o Yegatele Panduranganayakulu R/o 8-84B Maldhar peta Nadigadda, Nandyal, Kurnool, AP have changed my name to VENKATA NAGA RATNA YEGATELE (New name), W/o Yegatele Panduranganayakulu vide affidavit attested by Bulla Ramesh Babu.

REAL ESTATE

2500 చ॥గ॥లు డెవలప్‌మెంట్‌కి
విజయవాడ పటమట
NTR సర్కిల్‌కి దగ్గరగా రామలింగేశ్వరనగర్‌లో
Whatsapp Call Only +91609 06566

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజ మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

AP రాజధానిలో కమర్షియల్ స్థలం గజం 23 వేలు, మంగళగిరిలో గజం 14 వేలు, కమర్షియల్ 30 లక్షలు, 15 వేలు రెంటు, గుంటూరులో గజం 23 వేలు కమర్షియల్ 41 వేలు. Ph: 96035 30555.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

కానురులో 200, 336 చ॥గ, బెంజి సర్కిల్‌లో 400, 282 చ॥గ, ఆయుష్ హాస్పిటల్ దగ్గర 200, 315, 417 చ॥గ ప్లాట్లు. అమరావతిలో రెసిడెన్షియల్, కమర్షియల్ పూలింగ్ ప్లాట్లు కలవు. ✆ 88851 00666.

గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో వెంచర్లలో గల ప్లాట్స్, కమర్షియల్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మదలిచిన వారు సంప్రదించండి. ✆ 92469 61688.

కంకిపాడు పరిసర ప్రాంతాల్లో పొలాలు, ఇళ్ళ మధ్యలో వెంచర్‌లలో ఖాళీస్థలాలు, బిల్డింగ్‌లు కొనబడును. Contact: 93472 64298.

FLAT FOR SALE

KANURU

Ready to move 3BHK Flat for Sale. 5th Floor, W/F. Opp. VR Sidhardha University. ✆ 99853 45700 / 98496 76558.

3 BHK Flat for Sale @ Vijayalakshmi Towers-1, Pent house Opp. APSRTC Depo, Autonagar, VJA. Ph: 6301055574 (Pavan)

కానూరు కెనడీస్కూల్ ఎదురుగా 3BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ॥ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

Ready to Occupy, SR ప్యారడైజ్, విజయవాడ - కానూరు - మురళీనగర్ మెయిన్ రోడ్‌లో 2&3BHK ప్రీమియం ఫ్లాట్స్, బెంజిసర్కిల్‌కి 5KM, NTR హెల్త్‌యూనివర్శిటీకి 2KM, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం. ✆ 82977 01800.

కానూరు PVP సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ వెనుక తిరుమల క్యాస్టిల్, 2nd ఫ్లోర్ 2BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 98481 46308, 92907 26757.

కానూరు షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, వారధి రెసిడెన్సీలో F.No:402 గల 3 BHK ఫ్లాట్, ఈస్ట్ ఫేస్, అన్నివసతులతో అమ్మకానికి కలదు. ✆ 81218 85555.

PENAMALURU

గృహప్రవేశంకు సిద్ధముగా విజయవాడ, పెనమలూరులో, MRO ఆఫీస్ వద్ద New DLX 2 BHK (1346 S.Ft) ఫ్లాట్స్- Bank Loan సౌకర్యాలతో 43 లక్షలు. ✆ 97014 83087.

CURRENCY NAGAR

విజయవాడ, కరెన్సీనగర్‌లో, కనకదుర్గనగర్ కాలనీ, రోడ్డు No-2 లో సీతారామస్వామి క్రైజెన్ రెసిడెన్సీలో 3 BHK (1850 S.Ft) Flat అమ్మకం. 7 Yrs Old., ఫ్లాట్ - 401. ✆ 80083 48560/ 98493 20848.

4 BHK కరెన్సీనగర్, కేతినేని వారి వీధిలో అమృత్ రెసిడెన్సీ నందు ఫ్లోరుకు ఒక ఫ్లాట్ గల 5 ఫ్లోరులలో 5 వ ఫ్లోరు మాత్రమే అమ్మకం. (S.Ft. 2200, UDS 65 గ॥లు) మాడ్యులర్ కిచెన్, ఫర్నిషింగ్‌తో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న ఫ్లాటు అమ్మకం. ✆ 98481 10102, 98491 64444.

RAMAVARAPPADU

రామవరప్పాడు SLV Villas ప్రక్కన R.R. Infra Right Way Homes అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్ E/F 1782 S.Ft. గల 3BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 97037 29999.

2 BHK, E/F, 1st Floor in Group House 700 S.Ft., Semi Furnished Apartment (34 Sq. Yards) at Ramavarappadu @ 27 Lakhs. Contact: 93905 15052.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ - గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయా కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

తాడేపల్లి / AIIMS దగ్గరలో 3BHK తేజాస్ రెసిడెన్సీ S.Ft 3,100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

GENERAL

Brindavan Colony beside Siris Rajus House, Spacious Deluxe 3BHK 2285 Sft., E/F Flat 3rd Floor (Rate 1.8 Cr.) Ready to Occupy. ✆ 9440304304.

4BHK Ready to Occupy Luxury Flats for Sale at Vijayacon Square Gurunanak Nagar Colony, Behind Ushodaya. ✆94404 96840, 63037 51835.

Vijayawada, Madhuranagar: E/F, 2BHK (1120 S.Ft) Flat Sale. 1st Floor, Wooden TV Unit, Wardrobes & Modular Kitchen Etc. ✆ 98198 38431.

Ravuri Vista New 3BHK Appartments for Sale at Side Street of NAC Kalyana Mandapam. ✆ 88850 99038.

For Sale New Appartments Floor Wise 2675 Sq. Feet 4BHK at Old Malaria Street, Side Street of SRR College. ✆ 98482 99038.

3 LUXURY FLATS FOR SALE @ TADEPALLI
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 Sq.FEETS
UDS 137 YARDS
(Incloud 3 car parkings)
20x15 BED ROOMS 4
10X16 &10x8 BATH ROOMS 4
20x15 KITCHAN
20x15 DINNING
20x15 DRAWING HALL
20x10 HOME THEATER
63x17 LIVEING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
available Gn-fab DOORS & WINDOWS
92464 95788 / 99

VJA, మొఘల్‌రాజపురం VP సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రక్కన రఘురామ స్ట్రీట్‌లో శ్రీసాయి అపార్ట్‌మెంట్స్ నందు GF-3 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 99123 41163, 88976 23332.

రూ. 24 లక్షలకే న్యూ 2BHK ఫ్లాట్స్ పర్‌సేల్ ఏలూరు, సత్యపాడులో నార్త్, ఈస్ట్ ఫేసింగ్ రెడీటూ ఆక్యూపై. POP సీలింగ్. శ్రీచంద్ రెసిడెన్సీ ✆ 96761 22957.

2 BHK Flat అమ్మకం. మైసూర్ ప్రక్కరోడ్, బల్లెంవారి వీధి (మహానాడు రోడ్‌కి దగ్గరలో) St. Anns స్కూల్‌రోడ్ వసతి క్లాసిక్ 3rd ఫ్లోర్‌లో 2BHK 1200 S.Ft కబోర్డ్స్‌తో అమ్మకం. (3 బాల్కనీస్ రోడ్ ఫేస్). ✆ 98484 76499.

3 BHK డీలక్స్ ఫ్లాట్స్ 1450 Sft. గృహప్రవేశానికి సిద్ధంగా విజయవాడ అయోధ్యనగర్ సాయిబాబాగుడి రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 99590 10777.

VJA, మధురానగర్, గద్దెవారి పాలాలు ప్రక్కన వినాయకనగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా వున్న 2B/R ఫ్లాట్స్ (1008 చ॥అ॥) ఈస్ట్ - నార్త్ ఫేసింగ్ తో అమ్మకం. ✆ 92962 05727.

పెనమలూరులో ఇండిపెండెంట్ హౌస్‌లో ఉన్న 2 BHK ఫ్లాట్ + 1 పోర్షన్ 22 లక్షలకు అమ్మబడును. పోరంకిలో 3 BHK ఫ్లాట్ 60 లక్షలు, తాడిగడపలో 3 BHK ఫ్లాట్ 65 లక్షలకు అమ్మకం. ✆ 93464 82022, 92464 82022.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌకర్యములతో గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్న నార్త్ & ఈస్ట్ ఫేసింగ్ 3BHK Flat అమ్మకమునకు కలదు. ✆ 93946 26067/ 94903 53541.

విజయవాడ బందరురోడ్డు, Y.V. రావు హాస్పిటల్ దగ్గర, విష్ణువర్ధనరావు వీధిలో, కోడూరు రెసిడెన్సీ నందు, 3rd ఫ్లోర్‌లో, వెస్ట్‌ఫేస్, కార్నర్ ఫ్లాట్, మంచిగాలి, వెలుతురు సౌకర్యంతో 2 B/R సెమీఫర్నిష్డ్ ఫ్లాట్ (945 S.Ft.) కార్నర్, కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 73306 69565, 79957 91488.

విజయవాడ, బందరు రోడ్డుకు దగ్గరలో, DV మేనర్ దగ్గర, DV ఫుడ్ ప్లాజా వెనుక స్మిత టవర్స్ 2nd ఫ్లోర్‌లో తూర్పు ఫేసింగ్, ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK (1250 S.Ft.) ఫ్లాట్ అమ్మకం. ✆ 81426 68666.

కరెన్సీనగర్, 7వ లైన్ నుండి రామవరప్పాడులో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3BHK లగ్జరీ ఫ్లాట్ ఈస్ట్ - వెస్ట్ 2 రోడ్లతో గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నది. ✆ 98485 98331.

1256 Sft. 2BHK 3rd Flr., West Facing with Car Parking at Penamaluru, Vijayawada for Sale. Direct Parties only. Ph.: 9951904721.

FLAT FOR SALE
విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర **వసంత నివాస్** అపార్ట్‌మెంట్‌లో 2 BHK 3rd ఫ్లోర్ 1175 చ॥అ॥ తూర్పు పేసింగ్ లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అమ్మకము ✆ 94927 11449

Indira Towers in Vijayawada Next to Amrican Hospital 3 BHK Flat 1700 Sft, 4th Floor 100% Vasthu, 4 Balconies Lift Car park. ✆ 8897375017.

Fortune Homeland 3BHK Luxury Flat in Gated Community 1980 Sq.Ft. with Car Parking, Trendset Meadows, Madhura Nagar, VJA. ✆ 98481 54222

3BHK 1800 Sq.ft New Luxury Flats at Vijaya Lakshmi Colony Mahanadu Road with Wood Work and all Amenities. ✆ 94405 28023.

2 BHK Furnished Flat for Sale, 1000 S.Ft., E/F, With Car Parking. UDS/ 35 Yards at Ayyappa Nagar, VJA-7 Siva Shakthi Residency. ✆ 78426 32645, 83901 78359.

VJA, Eluru Road, BSNL Near Maruti Nagar, Sri Ramulu Street, Lane BP Bunk, 2 BHK (850 S.Ft.) Flat Sale. 2nd floor, UDS 50 Sq. yards. ✆ 98851 12999.

3BHK (1425 S.Ft.) Flat No. A1, 1st Floor, in Savvy Apartments at 12th Road Corner, Bharathi Nagar is for Sale. ✆ 94944 96688.

2BHK -39 Lakhs, 3BHK -58Lakhs ఫ్లాట్స్ AT- సెమిగేటెడ్ కమ్యూనిటీ నందు. 1170 S.Ft., & 1560 S.Ft., ఈడ్పుగల్లు, విజయవాడ - మచిలీపట్నం హైవేకు అతి సమీపముగా కలవు. ✆ 94944 76303, 98480 55344.

FLAT For SALE
2, 3 & 4 BHK Flats For Sale in Gated Community in Prime Area of Vijayawada Ready to Occupy
✆ 86391 23768 98481 51310

3 BHK ఇండివిడ్యువల్ లగ్జరీ ఫ్లాట్ (CRDA) Ready to Occupy బందరురోడ్డు టైం హాస్పిటల్ వెనుక వరలక్ష్మీపురంలో (బ్యాంక్ లోన్‌తో) ✆ 76719 22845.

గృహప్రవేశమునకు సిద్ధముగా 2 BHK & 3BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్ లో, నేషనల్ హైవేకి 100. మీ దూరంలో ఎకరం స్థలంలో 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్టుమెంట్ నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్, మొ॥ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

3BHK 1850 Sq ft పుల్లీ ఫర్నిష్డ్ లగ్జరీయస్ ఫ్లాట్స్ ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ రెడీ టు ఆక్యుపై ప్రైమ్ లొకేషన్, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కరెన్సీనగర్. ✆ 90524 13111, 93901 11339.

ఆయుష్ వెనుక రత్నదీప్ రోడ్ బాయిన బాబాజీ వీధిలో నారాయణ స్కూల్ దగ్గర APACE కమ్యూనిటీ నందు 3వ మరియు 5వ ఫ్లోర్‌లో 3 BHK - 1700 S.Ft. ఫ్లాట్లు అమ్మకం. Ph. 95004 66006.

యనమలకుదురు, రామలింగేశ్వరనగర్‌లో GK Towers, Flat No-2. బ్యాంకువారు ద్వారా అమ్మకమునకు కలదు. ✆ 9550195135, 9959831538.

3 BHK, 1250 Sq.Ft. ఫ్లాట్స్, కబోర్డ్స్, పాల్స్ సీలింగ్, కారు పార్కింగ్‌తో తాడిగడప ఊళ్ళో చెరువు దగ్గర గణేష్ రెసిడెన్సీ నందు (2nd & 3rd ఫ్లోర్స్) అమ్మకం. 40 లక్షలు. ✆ 95334 30709.

ప్రసాదంపాడులోని వికాస్ పబ్లిక్ స్కూల్ ఎదురు సందులో 2BHK ఫ్లాట్, కారు పార్కింగ్‌తో అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 93927 08230, 99088 74037.

హిమాలయ బిల్డర్స్. కానూరు మన కళ్యాణ మండపం దగ్గర, 3rd ఫ్లోర్‌లో, న్యూ 3BHK ఫ్లాట్ (1938 Sft.) గృహప్రవేశమునకు సిద్ధముగా కలదు. డెవలప్‌మెంట్‌కు సైట్స్ కావలెను. ✆ 99483 64836.

విజయవాడ, సిద్ధార్థ నగర్, SBI కాలనీ-2లో, ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ (2450 S.Ft.) ★ భారతీనగర్‌లో 3500 S.Ft. సూపర్ డీలక్స్ ఫ్లాట్, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94406 61789.

దుర్గాపురం రాజీవ్‌గాంధీ వీధిలో TVR మునిసిపల్ High School దగ్గర ఉత్తర రోడ్ తూర్పు పేసింగ్ 2BHK ఫ్లాట్స్ (1170S.Ft) అమ్మకం మీ స్థలములో మెటీరియల్ కాంట్రాక్ట్‌పై వర్కుచేయబడును. ✆ 94403 20398, 93943 24991, 92945 61111.

అర్జెంట్ సేల్: తాడిగడప డొంక రోడ్డులో ఎలవర్తి హైట్స్ అపార్ట్‌మెంట్ నందు 2BHK 1200 S.Ft. (Plinth 975) ఈస్ట్ ఫేస్ UDS 53, Flat అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ఫోన్ : 98496 99877, 98666 21762.

నున్న D.Mart ఎదురుగా గల అపార్ట్‌మెంట్స్‌లో 2BHK (875) S.Ft., 2,700/-కు, 3BHK (1134) S.Ft. 3,000/-కి అమ్మకానికి కలవు. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో. ✆ 90005 02222.

G+3 బిల్డింగ్ అమ్మకము
అమరావతి పరిధిలో ఉన్న కంకిపాడు నుండి ఎయిర్‌పోర్టుకు వెళ్ళే మెయిన్ రోడ్డులో ఎటువంటి ముంపు ప్రాంతం కానటువంటి, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బందర్ పోర్ట్‌కి వెళ్ళే హైవేకి దగ్గరలో, లిఫ్ట్ & కార్ పార్కింగ్ తో ఉన్న న్యూ బిల్డింగ్ 60 వేలు అద్దెలు వచ్చే 165 చ.గ లో కట్టిన (3 బెడ్ రూమ్స్, మొత్తం బిల్డింగ్ 5420 sft 3 ఫ్లోర్స్ కలిపి) అమ్మబడును.
ధర: కోటి 90 లక్షలు
100% బ్యాంక్ లోన్ సదుపాయం కలదు
906 3456 379 984 9247 554

మారుతీనగర్ ప్రకాశరావు వీధిలో 4BHK, లోటస్ స్క్వేర్ 4లో 3BHK 4వ ఫ్లోర్లో మహనాడురోడ్ గణేష్ నగర్ కాలనీ, 1వ రోడ్‌లో ఫ్లోర్‌కి 1 చొప్పున 3BHK, పైపుల రోడ్‌లో (గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ॥గ॥) అమ్మకం. ✆ 93953 01959, 93943 24991, 92945 61111.

పోరంకి, ప్రియపుడ్స్ ఎదురు రోడ్, 2BHK, 3BHK ప్రీమియం క్వాలిటీ, ఫ్లాట్స్, క్లాస్ లొకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం. గృహప్రవేశానికి సిద్ధం. ✆ 76740 82458.

కంకిపాడు గ్రామంలో NH5 ప్రక్కన నూతనంగా నిర్మించబడుతున్న చెర్రీస్ హైట్స్ అపార్ట్మెంట్ నందు 2BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. S.Ft 3000/-లు మాత్రమే. ✆ 98483 33868.

భవానీపురం HBకాలనీలో Opp: LIC బిల్డింగ్ రోడ్డు, ఓల్డ్ MIG, గ్రౌండ్ మరియు 2nd ఫ్లోర్లో ఫ్లాట్స్ 535 S.Ft, 52 గజాలు రిజిస్ట్రేషన్. @ 22 లక్షలు. ✆ 93929 69028.

